
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను
ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.
Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 296 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 12 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 296 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 12 September 2024 PAGES : 8 PRICE : 5/-

## సిక్కులు, రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

- 'లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల్లో ప్రజలను తప్పుదారి పట్టించేలా అవాస్తవాలు చెబుతుండటం సిగ్గుచేటు.
- ఇది దేశ ప్రతిష్టను దెబ్బతీయడమే
- భారతదేశంలోని సిక్కులను గురుద్వారాలలో తలపాగాలు ధరించేందుకు అనుమతించడం లేదు
- ఎన్డీయే ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేయాలని అనుకుంటోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారం



## ఆక్రమించుకోవడానికి కర్ణాటక సీఎం సీటు ఖాళీగా లేదు

- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య
- ముడా కుంభకోణం కేసులో హైకోర్టులో విచారణ
- సిద్దూ సీఎం పదవి నుంచి తప్పుకుంటే తదుపరి సీఎం ఎవరు? అనే చర్చ
- సీఎం పదవి ఖాళీగా లేనప్పుడు కొత్తగా మరొకరు సీఎం ఎలా అవుతారన్న సిద్ధరామయ్య



# ప్రజా హితం కోసం యుద్ధం తప్పడం లేదు



- అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు
- ఆక్రమణలను రిజిస్ట్రేషన్లు చేసి అక్రమాలు చేశారు
- వైసీపీ రంగులు, నంబర్లు చూసి అవి ఎవరివో తెలుసుకున్నాం
- ప్రజలు మమ్మలను గెలిపించారు కాబట్టి, వారిని నాశనం చెయ్యాలని చూస్తున్నారు
- ఈ నెల 17 లోపు నష్ట పరిహారంపై నిర్ణయం
- వరికి మాత్రం ఎకరానికి రూ. 10 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించాం

**ఏలూరు**

గడిచిన ప్రభుత్వం చేసిన తప్పుల వలన బుడమేరు విజయవాడ అతలాకుతలమైందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజ్ కట్టి 70 ఏళ్లు అయ్యిందన్నారు. ప్రకాశం బ్యారేజ్ పై అనేక ప్రాజెక్టులు వచ్చాయన్నారు. అయినా వాతావరణంలో మార్పుల వలన పెద్దఎత్తున నీరు వచ్చిందన్నారు. బుడమేరుకు గండ్లు పడినా గత ప్రభుత్వం పూడ్చలేదన్నారు. అప్పటి టీడీపీ పనులను సైతం రద్దు చేశారన్నారు. తరువాత వారు కూడా సొంతంగా పనులు చేయలేదన్నారు. ఆక్రమణలను రిజిస్ట్రేషన్లు చేసి అక్రమాలు చేశారని చంద్రబాబు పేర్కొన్నారు.

అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని చంద్రబాబు పేర్కొన్నారు. అందువల్లనే బుడమేరుకు వరద వచ్చినా తట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. బుడమేరు వరద అడ్డుకట్ట వేయడానికి ఒక యుద్ధమే చేశామన్నారు. ఏ మాత్రం సిగ్గుపడకుండా ఒక రాజకీయ పార్టీ మాట్లాడుతోందన్నారు. మూడు బోట్లను ఒకటిగా కట్టి కృష్ణానదిలో వదిలారన్నారు. ఎప్పుడు అవి వెళ్ళాయో తెలీదని వారంటున్నారన్నారు. బాబాయిని చంపేసి మాకు తెలీదన్న అన్న వారు.. బోట్లు ఎవరు వదిలారో తెలీదన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. వైసీపీ రంగులు, నంబర్లు చూసి అవి ఎవరివో తెలుసుకున్నామన్నారు. ఆ బోట్లు ప్రకాశం బ్యారేజ్ గేట్లను గుద్దితే, లంక గ్రామాలు ఏమయ్యేవని ప్రశ్నించారు. వైసీపీ పేపరు పెట్టి విషం చిమ్ముతోందన్నారు. ప్రజలు మమ్మలను గెలిపించారు కాబట్టి, వారిని నాశనం చెయ్యాలని చూస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి పార్టీ దేశంలో ఎక్కడా ఉండదన్నారు. నేరస్తులు - మిగతా 3లో



### వైసీపీ ప్రభుత్వం మద్యం విధానాన్ని

# అస్తవ్యస్తం చేసింది

- నాసిరకం మద్యం తెచ్చిన వైసీపీ నేతలు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారు.
- 'ఏపీలో మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తాం
- అక్టోబర్-1నుంచి కొత్త విధానాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం
- తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించేలా పాలసీ రూపొందిస్తాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సొంత ఆదాయం పెంచుకునేలా మద్యం పాలసీ తీసుకొచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం మద్యం తెచ్చిన వైసీపీ - మిగతా 3లో



## ఇవాళ ఒక నేరస్తుడ్ని మరో నేరస్తుడు కలిశాడు.


- ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్నారు
- జైలు వెలుపల మీడియాతో మాట్లాడుతూ బుడమేరు అంశం ప్రస్తావన
- బుడమేరు పాపం జగన్ దే నంటూ మంత్రి నిమ్మల కౌంటర్
- చంద్రబాబు 80 శాతం పనులు పూర్తి చేశాడని వెల్లడి
- మిగిలిన పనులు జగన్ పూర్తి చేసి ఉంటే వరద వచ్చేది కాదని స్పష్టీకరణ

**గుంటూరు**

గుంటూరు జైల్లో ఉన్న నందిగం సురేశ్ ను జగన్ కలవడం పట్ల కూటమి మంత్రులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాజాగా, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఇదే అంశంపై స్పందించారు. ఇవాళ ఒక నేరస్తుడ్ని మరో నేరస్తుడు కలిశారని, వారు ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్నారని నిమ్మల సెటైర్ విసిరారు. ఈ రాష్ట్రం కష్టాల గురించి కానీ, ప్రజల ఇబ్బందుల గురించి కానీ కనీస సమయం కేటాయించేందుకు ఆ నేరస్తులకు తీరికలేదని విమర్శించారు. జైల్లో ఉన్న ముద్దాయిని కలిసేందుకు రావడమే కాకుండా, జైలు బయటికి వచ్చి బుడమేరుపై - మిగతా 3లో

## ఉప్పొంగుతున్న గోదావరి

- ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద
- పాపికొండల విహార యాత్రకు బ్రేక్
- జలదిగ్బంధంలో లంక గ్రామాలు






## 'సెబ్'ను రద్దు చేసిన ఏపీ ప్రభుత్వం

- సెబ్‌ను ఏర్పాటు చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం నిర్ణయం
- గత ప్రభుత్వం జారీ చేసి జీవో నెం.12ను రద్దు చేసిన కూటమి సర్కారు
- సెబ్ విభాగానికి కేటాయించిన ఉద్యోగుల రిలీవ్

# రెడ్‌బుక్ మీకే సొంతం అనుకోవద్దు

- అధికార పార్టీ నాయకులకు వైఎస్ జగన్ హెచ్చరిక
- మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు
- టీడీపీ నాయకులు జైలుకు వెళ్లక తప్పదు
- రెడ్ బుక్ పేరిట తప్పుడు సంప్రదాయానికి బీజం వేస్తున్నారు
- ఈ తప్పుడు సంప్రదాయం రాబోయే రోజుల్లో సునామీలా వస్తుంది
- జైల్లో ఉన్న నందిగం సురేశ్ ను పరామర్శించిన జగన్
- ఇంత దుర్మార్గపు పాలన ఎక్కడా చూడలేదంటూ ఆగ్రహం



**అమరావతి**

ఏపీలో టీడీపీ నాయకులు అమలు చేస్తున్న రెడ్ బుక్ మీకే సొంతమని అనుకోవద్దని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు. టీడీపీ నాయకులు జైలుకు వెళ్లక తప్పదని అధికార టీడీపీ నాయకులను హెచ్చరించారు. గుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగాం సురేష్‌ను పరామర్శించిన అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడారు. రెడ్ బుక్ పేరిట తప్పుడు సంప్రదాయానికి బీజం వేస్తున్నారని, ఈ తప్పుడు సంప్రదాయం రాబోయే రోజుల్లో సునామీలా వస్తుందని, ఆరోజు ఇదే జైల్లో మీవాళ్లందరూ ఉంటారని హెచ్చరించారు. మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదని, - మిగతా 3లో


# ప్రజా హితం కోసం యుద్ధం తప్పడం లేదు

-మొదటిపేజీ తరువాయి

రాజకీయాల్లోకి వస్తే ఇలాగే ఉంటుందన్నారు. తాను రాజకీయాలను పక్కనపెడితే, వీరి తాట తీయడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. ఒక రాజకీయ పార్టీ ఆఫీసుపై దాడి చేసిన వారిని అరెస్టు చేస్తే విమర్శలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఒక నేరస్తుడితో రాజకీయం చేయక తప్పడం లేదన్నారు. ప్రజా హితం కోసం యుద్ధం తప్పడం లేదన్నారు. గత ప్రభుత్వంలో వరదలు వస్తే మిమ్మల్ని పరామర్శించారా? అని నిలదీశారు. చివరకు తన దెబ్బకు పరదాలు కట్టుకుని తిరిగే వ్యక్తి బురదలోకి దిగాడన్నారు. వరదల వలన దెబ్బతిన్న వరి పంటకు హెక్టారుకు రూ.25వేలు ఇవ్వాలని భావిస్తున్నామన్నారు. ఇలాంటి వ్యవస్థ తమకు వద్దని వైసీపీని ఓడించి, వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఈ నెల 17 లోపు నష్ట పరిహారంపై నిర్ణయం: చంద్రబాబు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఏలూరులో పర్యటిస్తున్నారు. తమ్మిలేరు ను పరిశీలించిన అనంతరం ఆయన సీఆర్‌రెడ్డి కాలేజ్ ఆడిటోరియంలో వరదలకు నష్టపోయిన రైతులు, వరద బాధితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీలోపు నష్ట పరిహారంపై నిర్ణయం తీసుకుంటామని, వరికి మాత్రం




ఎకరానికి రూ. 10 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఉప్పుటేరుపై రెగ్యులేటర్ నిర్మాణంపై సీరియస్‌గా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు తెలుగుదేశం హయాంలో 72 శాతం పూర్తిచేసామని.. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పోలవరాన్ని ముంచేసారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఇప్పుడు పోలవరం పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో కేంద్రంతో మాట్లాడి రూ. 12 వేల కోట్లు తీసుకువచ్చామన్నారు. త్వరలోనే పోలవరం పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగా తీసుకుంటామని, వరదల వలన సాగునీటి సంఘాల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే అవి వస్తాయని తెలిపారు. శనివారపుపేట కాజ్‌వే స్థానంలో వంతెన నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు చేస్తున్నానని, పెదపాడు మండలంలో లోయేరు వాగు మరమత్తులు చేపడతామని చెప్పారు. వరదల వలన నష్టపోయిన అందరినీ ఆదుకుంటామని స్పష్టం చేశారు. తాను, తన మిత్రుడు పవన్ కళ్యాణ్, బీజేపీలు (కూటమి ప్రభుత్వం) సుపరిపాలన అందిస్తామని, కౌలు రైతుల ఖాతాల్లోకి నేరు ఇన్ పుట్ సబ్సీడీ వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గతంలో బుడమేరు గండ్లు వైసీపీ ప్రభుత్వం పూడ్చలేదని, భారీ వరదలకు వాతావరణంలో మార్పులే కారణమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో బుడమేరు ఆక్రమణలు జరిగాయని, తప్పుడు రిజిస్ట్రేషన్లతో అక్రమ కట్టడాలకు అధికారులు అనుమతి ఇచ్చారని, వైసీపీ పాలనతో నకిలీ బిల్లులతో డబ్బును కాజేశారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రకృతి విపత్తుతో ప్రజలకే నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుడమేరు గండ్లు పూడ్చివేతతో విజయవాడకు వరద ఆగిందన్నారు. బోట్లు వదిలి ఏమీ తెలియనట్లు వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని, బోట్లను వదిలింది వైసీపీకి చెందిన వారేనని సీఎం చంద్రబాబు అన్నారు. బ్యారేజీకి వచ్చింది అక్రమ ఇసుక వ్యాపారం చేసే బోట్లేనని స్పష్టం చేశారు. నేరాలు చేసే వ్యక్తులు ప్రజా జీవితంలో ఉంటూ.. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం మొత్తం దోచేసిందని, అప్పులు మిగిల్చిందని.. వాటిని భర్తీ చేస్తున్నామని, ఖాళీ ఖజానాతో రాష్ట్ర అభివృద్ధి ఆగిపోయిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రెడ్‌బుక్ మీకే సొంతం అనుకోవద్దు..

-మొదటిపేజీ తరువాయి

ఇవన్నీ తాత్కాలికమే, మీరు భూస్థాపితం అయ్యే రోజులు వస్తాయని అన్నారు. విజయవాడ వరదలను డైవర్ట్ చేయాలని బోటు వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబుపై మండిపడ్డారు. చంద్రబాబు తప్పుల నుంచి దృష్టి మరల్చేందుకే నాలుగేళ్ల నాటి కేసును తిరగదోడారని ఆరోపించారు. అక్రమ కేసు బనాయించి ఒక దళిత నేతను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత దుర్మార్గపు పాలన ఎక్కడా లేదని అన్నారు. నాడు దాడి ఘటనలో నందిగం సురేశ్ పాల్గొని ఉంటే సీసీటీవీ ఫుటేజిలో కనిపించాలి కదా... అని వ్యాఖ్యానించారు.

నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నన్ను కూడా దూషించారు... అయినా గానీ చంద్రబాబులా కక్షసాధింపు చర్యలకు దిగలేదు అని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు తప్పుడు సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని, రేపు టీడీపీ నాయకులకు కూడా ఇదే గతి పడుతుందని, వారు కూడా ఇదే జైల్లో ఉండాల్సి వస్తుందని ఘాటు హెచ్చరికలు చేశారు.

రెడ్ బుక్ అంటున్నారని, అదేమీ ఘనకార్యం కాదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు పాలనను నిర్లక్ష్యం చేసి రెడ్ బుక్ పైనే శ్రద్ధ చూపిస్తున్నాడని ధ్వజమెత్తారు.

**టీడీపీ గెలవగానే ఆ బోట్లపై విజయోత్సవాలు చేసుకోలేదా...?**



వాతావరణ హెచ్చరికలను చంద్రబాబు పట్టించుకోలేదని జగన్ విమర్శించారు. బాబు తన ఇంటిని కాపాడుకునేందుకు విజయవాడను బలి చేశారని, బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడ వరదలకు కారణమయ్యారని ఆరోపించారు. తద్వారా 60 మంది ప్రాణాలు కోల్పోయారని, మరి చంద్రబాబుపై ఎందుకు కేసు పెట్టరు? అని జగన్ ప్రశ్నించారు. ఆఖరికి చంద్రబాబు బోట్లతోనూ రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆ బోట్లకు ఎవరి హయాంలో అనుమతి వచ్చిందో తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు విజయం సాధించగానే, ఇవే బోట్లపై విజయోత్సవాలు చేసుకున్నారని... అన్నింటికీ మించి బాబు, లోకేశ్ తో కలిసి బోట్ల యజమాని ఉషాద్రి ఫొటోలు కూడా దిగాడని జగన్ వెల్లడించారు. టీడీపీ వాళ్లకు చెందిన బోట్లను వైసీపీ నేతలవంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రకాశం బ్యారేజీకి కొట్టుకొచ్చిన బోట్లను రాజకీయం చేయాలని చూస్తున్నారని, బోట్లకు పర్మిషన్ ఇచ్చింది చంద్రబాబేనని విమర్శించారు. చంద్రబాబు సీఎం కాగానే ఈ బోట్లతో విజయోత్సవ ర్యాలీలు చేపట్టారని పేర్కొన్నారు. నాలుగు నెలల నుంచి బోట్లు అక్కడే ఉన్నాయని, బోటు నిందితుడు ఉషాద్రి టీడీపీకి చెందిన వ్యక్తేనని ఆరోపించారు.

రాష్ట్రానికి తుఫాన్ వస్తుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించినా కూడా ముఖ్యమంత్రి అధికారులతో రివ్యూ చేయలేదని పేర్కొన్నారు. హోంశాఖ లోతట్టు ప్రాంతాల్లోని వారికి అలర్ట్ జారీ చేయాల్సి ఉండగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. మీ సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలని , రెవెన్యూ శాఖ రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జగన్ డిమాండ్ చేశారు.

## పారిశుద్ధ్య సేవలు నిరుపమానం

# 10 రోజులుగా విస్తృత సేవలు

**విజయవాడ :** విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తి పదకొండో రోజుకు చేరింది. ఆగస్టు 31వ తేదీ తెల్లారేసరికి విజయవాడ నగరంలో సగభాగం బుడమేరులో కలిసిపోయింది. వారం రోజులకు పైగా వరద నీటిలోనే ఉండిపోయింది. సెప్టెంబర్ 1వ తేదీ సాయంత్రానికి విజయవాడ నగరాన్ని ఆదుకోడానికి రాష్ట్రం నలుమూలల నుంచి పారిశుధ్య కార్మికుల్ని తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అన్ని కార్పొరేషన్లు, పురపాలక సంఘాల నుంచి అందుబాటులో ఉన్న శానిటరీ వర్కర్లను విజయవాడకు తరలించారు. సెప్టెంబర్ 2 తేదీ నాటికి వీరంతా విజయవాడ చేరుకున్నారు. ఒకటి రెండు రోజుల్లో పని పూర్తి చేసుకుని వెళ్లిపోతామనుకుని కుటుంబాలను వదిలి రెండు మూడు జతల బట్టలతో రాష్ట్రం నలుమూలల నుంచి కార్మికులు విజయవాడకు వచ్చారు. విజయవాడ నగరంలో వైఎస్సార్ కాలనీ మొదలుకుని మిల్క్ ప్రాజెక్టు, భవానీపురం, ఉర్మిళానగర్, కబేళా, చిట్టినగర్, పాలఫ్యాక్టరీ, వించిపేట, నైజాంగేటు, రాజరాజేశ్వరిపేట, కంసాలిపేట, అజిత్ సింగ్ నగర్ వాంబేకాలనీ, అయోధ్యనగర్, దేవీ నగర్, న్యూ ఆర్‌ఆర్‌పేట, పాయకాపురం, కండ్రిక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇవన్నీ విజయవాడ కార్పొరేషన్‌లో ఉన్న ప్రాంతాలు. దాదాపు రెండున్నర లక్షల కుటుంబాలు నివసిస్తున్నాయి. వీటికితోడు విజయవాడ రూరల్ మండలంలో జక్కంపూడి, కొత్తూరు – తాడేపల్లి, అంబాపురం, షాబాద్, శాంతినగర్, కవులూరు గ్రామాలను కూడా వరద ముంచెత్తింది. విజయవాడలో దాదాపు ఆరున్నర లక్షల మంది ప్రజలు వారం రోజుల పాటు వరద నీటిలో చిక్కుకోవడంతో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా వరద ప్రారంభమైన వెంటనే పారిశుధ్య కార్మికుల్ని విజయవాడకు తరలించారు. మరోవైపు విజయవాడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కార్మికుల్లో చాలామంది వరద బాధితులుగా మారారు. సింగ్ నగర్, పాయకాపురం, ఆర్‌ఆర్‌పేట ప్రాంతాల్లో నివసించే కార్మికులు కట్టుబట్టలతో నిర్వాసితులుగా మిగిలారు. నగరాన్ని ముంచెత్తిన వరదల్లో డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డు పడిన చెత్తను తొలగించడం మొదలుకుని వీధుల్లో పారిశుధ్య పనుల వరకు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులు భుజానికి ఎత్తుకున్నారువరద హెచ్చరికల నేపథ్యంలో కార్మికుల్ని విజయవాడకు తరలించాలని అప్పటికప్పుడు ఆదేశించడంతో కమిషనర్ స్థాయి అధికారులు



మొదలుకుని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు, కార్మికులు విజయవాడకు వచ్చేశారు. చాలామంది కార్మికులకు కనీసం కాళ్లకు చెప్పులు కూడా లేకుండానే నగరానికి వచ్చారు. సెప్టెంబర్ 2,3తేదీల్లో కూడా విజయవాడలో వర్షం కురుస్తున్నా అలాగే పనిచేశారు. రెండు మూడు రోజుల్లో వరదలు తగ్గిపోయి, స్వస్థలాలకు వెళ్లిపోతామని భావించిన వారు 9రోజులుగా నగరంలోనే ఉండిపోయారు. కళ్యాణమండపాలు, కమ్యూనిటీ హాళ్లు, క్రీడా ప్రాంగణాల్లో వారికి వసతి కల్పించారు. ఊరు కాని ఊరులో ప్రకృతికి ఎదురొడ్డి శ్రమిస్తున్నారువీధులకు వీధులు వరద నీటిలో మునిగిపోవడంతో టన్నుల కొద్ది వ్యర్థాలను తొలగిస్తున్నారు. సోమవారం నాటికి వరద ప్రభావం కొద్దిగా తగ్గడంతో పారిశుధ్య పనుల్లో వేగం పెంచారు. రాష్ట్రంలోని వేర్వేరు మునిసిపాలిటీల నుంచి దాదాపు 7600మంది కార్మికులు విజయవాడలో వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. వీధుల్ని శుభ్రం చేయడం మొదలుకుని వరద నీటిలో మునిగిపోయిన ఇళ్లను శుభ్రం చేయడం వరకు అంతా తామై శ్రమిస్తున్నారు. పారిశుధ్య కార్మికులుగా వచ్చిన మహిళలు, పురుషులు ప్రతి వీధిని ఫైర్ సిబ్బంది సాయంతో శుభ్రంగా ఉడ్చేస్తున్నారు. ఈ క్రమంలో చాలామంది కార్మికులకు కనీసం కాళ్లకు చెప్పులు కూడా లేకుండానే పనిచేస్తున్నారు. గత పది రోజులుగా విజయవాడలో వాన కురవని రోజు లేదు. రెండు మూడు రోజులుగా అల్పపీడన ప్రభావంతో రోజంతా వర్షం, చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. తలలకు టోపీలు లేకున్నా, కాళ్లకు చెప్పులు లేకున్నా వరద ముంపుల్లో చిక్కిన విజయవాడను? తమ చేతులతో శుభ్రం చేస్తున్నారు. టన్నుల కొద్ది వ్యర్థాలు, తడిచి పాడైపోయిన దుస్తులు, ఆహార పదార్థాలు, పనికి రాకుండా పోయిన బెడ్డింగులు, ఒకటేమిటి అంతులేని వ్యర్థాలను చేతులతోనే ఎత్తిపోస్తున్నారు. ఇక వరద ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీ చేస్తున్న ఆహారాన్ని తినేసిన తర్వాత, మిగిలిపోయిన ఆహారాన్ని రోడ్ల పాలు చేస్తే తమ చేతులతో వాటిని ఎత్తి తరలిస్తున్నారు.

పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలకు విజయవాడ నగరం ఏమిచ్చినా తీర్చుకోలేనంత రుణాన్ని కార్మికులు మిగులుస్తున్నారు. వరద సహాయక చర్యల్లో అన్ని ప్రభుత్వ శాఖలు పాల్గొంటున్నా అత్యధికంగా శ్రమిస్తున్నది మాత్రం పారిశుధ్య కార్మికులే. నాలగైదు రోజుల్లో ఇళ్లకు వెళ్లిపోతామనుకున్నామని, ఇక్కడ పరిస్థితులు, వరద ముంపు వారంపైగా కొనసాగడంతో తాము కూడా ఉండిపోవాల్సి వచ్చిందని కడప నుంచి వచ్చిన కార్మికులు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 7600మంది పారిశుధ్య కార్మికులు విజయవాడకు వచ్చారు. అధికారులతో కలిపి 10వేల మందికి పైగా నగరాన్ని తిరిగి మునుపటి స్థితికి తెచ్చేందుకు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. మధ్యలో కొద్ది గంటల పాటే విశ్రమిస్తున్నారు. త్వరగా పని పూర్తి చేస్తే ఇళ్లకు వెళ్లొచ్చనే ఉద్దేశంతో తెల్లవారక ముందే చీపుర్లు, పారలతో పనిలో దిగుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో విధుల కోసం రెండు, మూడు జతల బట్టలతో నగరానికి వచ్చారు. ఎప్పుడు తిరిగి వెళ్లడానికి అనుమతిస్తారో తెలియదని, చేయాల్సిన పని పూర్తి చేసి వెళ్తామని కార్మికులు చెబుతున్నారు. పారిశుధ్య కార్మికులు వరద ప్రభావితప్రాంతాల్లో శుభ్రం చేసిన తర్వాత శానిటేషన్ చేస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చేస్తున్నారు. కాళ్లకు చెప్పులు, కనీస సదుపాయాలు లేకున్నా వారు అందిస్తున్న సేవల్ని చూసి విజయవాడ నగర వాసులు సెల్యూట్ చేస్తున్నారు.

## ‘సెబ్’ను రద్దు చేసిన ఏపీ ప్రభుత్వం

సెబ్ ఉద్యోగులు ఎక్సైజ్ శాఖలో రిపోర్ట్ చేయాలని డీజీపీ ఆదేశాలు స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో (సెబ్)ను రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ‘సెబ్’ ను ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.12ను కూటమి ప్రభుత్వం తాజాగా రద్దు చేసింది. ‘సెబ్’ విభాగానికి గత ప్రభుత్వం కేటాయించిన సిబ్బందిని రిలీవ్ చేసింది. ఎక్సైజ్ శాఖలో రిపోర్ట్ చేయాలని ‘సెబ్’ సిబ్బందికి డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశించారు. ‘సెబ్’ కు చెందిన వాహనాలు, ఫర్నిచర్, కంప్యూటర్లు, అద్దె భవనాలను ఎక్సైజ్ శాఖకు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఎక్సైజ్ శాఖలోని 70 శాతం సిబ్బందిని ‘సెబ్’ కు కేటాయిస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ‘సెబ్’ ఇన్నాళ్లూ ఎక్సైజ్ శాఖకు అనుబంధంగా పనిచేసింది.




## వైసీపీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసింది

-మొదటిపేజీ తరువాయి

నేతలు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని మండిపడ్డారు. నూతన మద్యం పాలసీ రూపకల్పనపై క్యాబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ పాల్గొన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు పర్యటించి ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం విధానాలపై అధికారులు ఇచ్చిన నివేదికపై మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..”ఏపీలో మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తాం. అక్టోబర్–1నుంచి కొత్త విధానాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆరు రాష్ట్రాల మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నాం. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించేలా పాలసీ రూపొందిస్తాం. గత వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఏపీలో గంజాయి వినియోగం బాగా పెరిగింది. జగన్ చేసిన తప్పులపై ప్రజలే మాకు రెడ్ బుక్ ఇచ్చారు. సామాన్యుల నుంచి మొదలుకుని.. చంద్రబాబు వరకూ అందర్నీ జైల్లో పెట్టించి జగన్ వేధించారు. చేసిన తప్పుల నుంచి ఆయన తప్పించుకోలేరు. కచ్చితంగా శిక్ష పడుతుంది. వైఎస్ జగన్ చేసిన అరాచకాలను ఎవ్వరూ మరచిపోలేరు. సీఎం చంద్రబాబు 10రోజుల పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఉంటూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో వరద ప్రాంతాల్లో పర్యటించేందుకు వెళ్లారు. విపత్కర పరిస్థితుల్లో ఇంతలా కష్టపడుతున్న మాపై జగన్ అసత్యపు ప్రచారం చేస్తున్నారు. జైల్లో ఉన్న ఖైదీని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ వెళ్లారు తప్ప వరద బాధితుల గురించి ఆయనకు అక్కర్లేదు” అని అన్నారు.




## ఇవాళ ఒక నేరస్తుడ్ని మరో నేరస్తుడు కలిశాడు...

-మొదటిపేజీ తరువాయి

అబద్ధాలు వల్లెవేస్తున్నారని జగన్ పై మండిపడ్డారు. ఆ రోజు ఒక్క చాన్స్ అని ప్రజలను ఏమార్చి, ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంపదను ఏవిధంగా అయితే లూటీ చేశాడో, మళ్లీ ఇవాళ అదే తరహాలో అసత్యాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. “విజయవాడను ముంచేసిన బుడమేరు పాపం నీది కాదా? అని జగన్ మోహన్ రెడ్డిని సూటిగా అడుతున్నా. బుడమేరుకు సంబంధించి వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి కృష్ణా నదికి 11 కిలోమీటర్ల వరకు డైవర్షన్ చానల్ ఉంది. ఇలాంటి ఆకస్మిక వరదలు వస్తాయన్న ఆలోచనతో... 5 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఆ డైవర్షన్ చానల్ ను 37,500 క్యూసెక్కుల నీటి సామర్థ్యానికి విస్తరించడానికి, లైనింగ్ చేయడానికి 2014లో చంద్రబాబు టెండర్లు పిలిచారు. రూ.464 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. మిగిలిన పనులు చేయడానికి రూ.206 కోట్లకు జీవో ఇచ్చి, పనులు కేటాయించాం. 2019లో అధికారంలోకి వచ్చాక జగన్ బుడమేరు డైవర్షన్ చానల్ కు సంబంధించి ఒక్క అర్ధ రూపాయి పని ఎందుకు చేయలేదు? ఐదేళ్ల పాలనలో ఒక్క తట్ట మట్టి కూడా ఎందుకు వేయలేదు? నువ్వు కొత్తగా నిధులు తీసుకురానక్కర్లేదు... మిగిలిన పనులు ఎందుకు చేయలేకపోయావు? బుడమేరు డైవర్షన్ చానల్ పనులను చంద్రబాబు 80 శాతం చేశారు. ఆ మిగిలిన పనులను నీ ఐదేళ్ల పాలనలో పూర్తి చేసి ఉంటే, ముఖ్యంగా ఆ లైనింగ్ పూర్తయ్యుంటే ఇవాళ బుడమేరుకు గండ్లు పడి ఉండేవి కావు కదా! ఇవాళ విజయవాడ నగరం మునిగి ఉండేది కాదు కదా! ఈ విధంగా విజయవాడను నీ చేతగానితనంతో ముంచేసిన పాపం నీది కాదా? మళ్లీ ఏ ముఖం పెట్టుకుని ఇవాళ బుడమేరు గురించి మాట్లాడుతున్నావు?” అంటూ జగన్ పై ధ్వజమెత్తారు.




## ఉప్పొంగుతున్న గోదావరి..



గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది.. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండడంతో క్షణక్షణానికీ ప్రవాహం పెరుగుతోంది. ఏపీలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి మట్టం 14.20 అడుగులకు చేరింది. దీంతో అధికారులు అన్ని గేట్లు ఎత్తి 13.27 లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గోదావరి ఉగ్ర రూపం దాల్చడంతో పాపికొండల యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పలు లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పి.గన్నవరం మండలం, మామిడికుదురు మండలాల్లో కాజ్ వేలు నీట మునిగాయి. జనం నాటుపడవలపై ప్రయాణం సాగిస్తున్నారు. అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో పలు గ్రామాలను వరద ముంచెత్తింది. చింతూరు మండలంలో 22 గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. వీఆర్ పురం మండలంలోని ప్రధాన రహదారులను వరద ముంచెత్తడంతో 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తూర్పుగోదావరి, అల్లూరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తమయ్యారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్‌లను, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. సీతానగరం మండలంలోని ములకల్లంక, రాజమండ్రి అర్బన్ మండలం బ్రిడ్జిలంక, కేతవారిలంక, వెదురు లంక ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జై జై గణేశా....బై బై గణేషా....!!






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11) గణేష్ నవరాత్రుల్లో భాగంగా గణనాథులు ఐదు రోజులు పూజలు నిర్వహించుకుని కొత్తపట్నం నిమజ్జనానికి బయలుదేరారు. వివిధ మండలాల నుంచి గణనాథులు డీ జే పాటలతో డప్పులతో చిన్న, పెద్ద, మహిళలు, అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఆనందంగా గణేష్ ఉత్సవాల్లో డాన్సులు వేసుకుంటూ భక్తులు ఊరేగింపులు పాల్గొన్నారు. కొత్తపట్నంలో సముద్రపు తీరం వద్ద అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్ని సరదాగా కేరింతలు కొడుతూ సముద్ర స్నానాలు నిర్వహించారు. ఎక్కువ దూరం వెళ్లకుండా పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ఎటువంటి ఆ సంఘటనలు జరగకుండా ఎక్కువ లోతుకి వెళ్లకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

4

# కనిగిరి మున్సిపాల్టీలో అంతర్యుద్ధం

## వార్డు అమినిటీ శ మున్సిపల్ ఏఈ
## మూలనపెట్టిన మున్సిపల్ ట్యాంకర్లు
## ప్రజలకు మాత్రం నీటి కష్టాలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 11)




కుక్క పని గాడిద చేసిన చందంగా ఉంది మున్సిపాల్టీలో ఉద్యోగుల పరిస్థితి. మున్సిపల్ కమిషనర్ కలెక్షన్‌ల కోసం అడ్డగోలుగా వ్యవహరించారు. మున్సిపల్ ఏఈ ని పక్కన పెట్టి ఆయన విధులు ఓ వార్డు అమినిటీకి ఇచ్చారు. ఏఈ ఇన్‌ఛార్జి బాధ్యతలు చూస్తున్న ఆ చిరుద్యోగి కార్యాలయాన్ని శాశించే స్థాయికి వెళ్ళింది. పట్టణంలో నీటి రవాణా విషయంలో అప్పటి కమిషనర్ ఆమె కలిసి ఇష్టానుసారంగా వ్యవహరించారు. పట్టణ ప్రజలకు నీటి కష్టాలు తెచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆదేశాలను సైతం ఖాతరు చేయకపో వడంతో ఆ కమిషనర్ పై బదిలీ వేటు పడింది. నూతన కమిషనర్ విధుల్లో చేరిన మరుసటి రోజే విజయవాడ వరద విధుల్లో పాల్గొన్నారు. దీంతో మున్సిపల్ ఏఈ, ఇన్‌ఛార్జి ఏఈ ల మధ్య వివాదం మరింత ముదిరింది. బదిలీ పై వెళ్ళిన కమిషనర్ రంగారావు వార్డు అమినిటీకి పూర్తి భరోసా ఇవ్వడంతో ఆమె నీటి రవాణా విషయంలో ఇప్పటికీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంది. ఇన్‌ఛార్జి ఏఈ, రెగ్యులర్ ఏఈ ల మధ్య వివాదం మరింత పెరగడంతో మున్సిపల్ ట్యాంకర్లకు డీజిల్ కొట్టించకపోవడంతో ఐదు మున్సిపల్ ట్యాంకర్లు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. నీటి రవాణా విషయాన్ని పర్యవేక్షించేది ఎవరో తెలియక పట్టణ ప్రజలు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. మున్సిపల్ ట్యాంకర్లు తిరిగే 15, 16 వార్డుల్లో నీటి రవాణా ఆగిపోయింది. నీటి ట్యాంకర్ల కు ఆయిల్ కొట్టించి నీటి రవాణా చేయించాల్సిన మున్సిపల్ ఇంజనీర్లు పట్టింపులకు పోయి ప్రజలకు నీటి కష్టాలు తెచ్చిపెట్టారు. ఆయిల్ ట్యాంకర్ల ఆయిల్ ఇండెంట్ బుక్ మా వద్ద లేదంటూ ఎవరికి వారే తప్పించుకుంటున్నారు. కనిగిరి మున్సిపాల్టీలో అవినీతి మత్తులో జోగుతున్న ఇంజనీరింగ్ విభాగపు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కమిషన్‌ల కోసం అరువులు చాస్తూ ప్రజల నీటి రవాణాను పట్టించుకోవడం లేదు. మూలన పడ్డ మున్సిపల్ ట్యాంకర్లను నడిపించేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నా అధికారుల మధ్య నెలకొన్న విభేదాలు ప్రజలకు నీటి కష్టాలను మరింత తెచ్చిపెట్టాయి. నీటి రవాణాను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు ఒకరి పై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారు. నీటి రవాణా పై కింద స్థాయి సిబ్బందికి సూచనలు ఇవ్వాల్సిన నూతన మున్సిపల్ కమిషనర్ తనకు పట్టదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల అంతర్యుద్ధం పై కమిషనర్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేసినా విజయవాడ విధుల్లో ఉన్నానంటూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారు. వరద విధుల్లో ఉన్న కమిషనర్ అత్యవసరమైన నీటి రవాణాను ఫోన్‌లో నైనా పర్యవేక్షించాల్సి ఉంది. కానీ కమిషనర్ నిర్లక్ష్యం పై పట్టణ ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు. కనిగిరి మున్సిపాల్టీ మంచినీటి పథకం ద్వారా సాగర్ జలాలు సరఫరా జరగకున్నా నెలకు రూ.3 లక్షల నిధులు స్వాహా చేశారు. వెలుగు దిన పత్రిక ఈ అవినీతిని వెలుగులోకి తేవడంతో బిల్లుల భాగోతం ఆగిపోయింది. శానిటేషన్‌లో కూడా భారీ అవినీతి జరుగుతుందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నీటి రవాణా విషయంలో నిర్లక్ష్యం వహించడంతో కమిషనర్ రంగారావు పై బదిలీ వేటు పడింది. నీటి రవాణా విషయంలో ఇంకెవరెవరిపై వేటు పడుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. తాజా, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మున్సిపల్ ఆఫీస్ కేంద్రంగా అవినీతికి తెగబడ్డారు. అప్పటి నుండి అధికారుల్లో కూడా తీవ్ర నిర్లక్ష్యం నెలకొంది. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి స్పందించి అవినీతిలో అంటకాగుతున్న మున్సిపల్ అధికారుల పై చర్యలు తీసుకుని పట్టణ ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# దోర్నాలలో కలెక్టర్ తమీమ్ అన్సారియా సుడిగాలి పర్యటన



(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 11) దోర్నాల మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. పెద్ద దోర్నాల మండలంలోని రామచంద్రకోట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సందర్శించి జామ పంటను సాగుచేస్తున్న అంబటి తిరుపతి రెడ్డి కి సంబంధించిన పొలంను పరిశీలించి రైతుతో మాట్లాడారు. జామ పంట వలన ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది, సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది. తదితర వివరాలను కలెక్టర్ రైతును అడిగి తెలుసు కున్నారు. ఈ జామ పంట సాగు కు సంబందించిన ప్లాంటేషన్ కు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుకు మూడు సంవత్సరాలకు గాను 4.57 లక్షల రూపా యలు వంద శాతం సబ్సిడీతో మంజూరు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం 2.34 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని ఎపిడి శ్రీమతి నిర్మల ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మార్కాపురం డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా జాతీయ ఉపాధి హామీ పథకం పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, ఎపిడీను ఆదేశించారు. అనంతరం ఇటీవల భారీ వర్షాల కారణంగా చిన్న దోర్నాల గ్రామం వద్ద దెబ్బతిన్న తీగలేరు వాగు చప్టాను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న దోర్నాల గ్రామం వద్ద ఎండిపోయిన బోరు బావికి వాటర్ రీఛార్జ్ నిర్మాణానికి చేపట్టిన పనులకు (తరువాయి 4లో...)

# వైభవోపేతంగా రాములవారి గుడి వినాయక నిమజ్జనం

## అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు
## మహిళా భక్తుల డాన్సులతో హోరెత్తిన వైనం
## రూ.50,116 లు పలికిన స్వామి వారి లడ్డు
## భారీగా అన్నదానం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11) పొదిలి పట్టణంలోని కాలేజీ రోడ్డులో గల రాములవారి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం బుధవారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. తొలుత స్వామి వారికి షణ్ముఖ వెలుగు దిన పత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ, మోహన సుందరి దంపతులు, కుమార్తెలు సాయి లేఖన, షణ్ముఖ ప్రియ, గొలమారి విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు (తరువాయి 4లో...)







# జైజై గణేశా....బైబై గణేషా...!!










# దోర్నాలలో కలెక్టర్ తమీమ్ అన్సారియా సుడిగాలి పర్యటన

జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. పడిన వర్షం నీటిని బోరు బావులకు రీఛార్జ్ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ పెద్దదోర్నాల జూనియర్ కళాశాలను సందర్శించి మొక్కలు నాటి, కళాశాల ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బాగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. ఈ ఆవరణంలో ఇంటర్మీడియట్, డిగ్రీ క్లాసులు జరుగుచున్నవని, అదనపు గదులు అవసరమని కళాశాల ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. హాస్పిటల్‌లో మౌలిక సదుపాయాలు, ఓపి, ఐపి బ్లాకులు, ఎమర్జెన్సీ వార్డులతో పాటు పలు విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడిసి కల్పించే సదుపాయాలు, అలాగే వైద్య సిబ్బంది సంఖ్య తదితర వివరాలను సంబంధిత ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న రోగులతో వైద్య సదుపాయాలపై, వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలు అందించడంలో అనేక పిర్యాధులు వస్తున్నాయని, వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రినాగ్, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, తహసీల్దార్ కిన్నెర శాంతి, విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్, హౌసింగ్ ఏఈ శివశంకర్,ఏపీవో వినయ్, ఏపిఎం దర్శనం పోలయ్య, అటవీ శాఖ అధికారి విశ్వేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# స్టాఫ్ నర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)

ఏ సి ఎస్ ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులుగా ఉద్యోగాలు చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని ఏ సి ఎస్ ఆర్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శరత్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని స్థానిక ఎస్ ఎస్ ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులందరూ తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీఎస్ఆర్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శరత్ బాబు మాట్లాడుతూ గత 2001 నుండి సుమారు 14 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయలేదన్నారు. దీంతో ఎంతో విలువైన కాలాన్ని నష్టపోతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం కల్పించడంలోనూ ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. రెగ్యులర్ స్టాఫ్ నర్స్ కంటే కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులుగా ఉద్యోగాలు చేస్తున్న వారి అధిక శాతం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 115 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ జీవో నెంబర్ 53 ద్వారా స్టాఫ్ నర్స్ లను రెగ్యులర్ ఉద్యోగులుగా చూపిస్తున్నప్పటికీ అంతే కాకుండా ఏఎన్ఎం, జిఎన్ఎమ్‌లను స్టాఫ్ నర్సులుగా తీసుకోవడంతో బిఎస్సి నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్ చేసిన వారందరూ తమ విలువలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఏఎన్ఎం లను స్టాఫ్ నర్సులుగా తీసుకోవడం జరిగిందని దాంతో బిఎస్సి నర్సింగ్ ఎంఎస్సీ నర్సింగ్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రూత్ గ్రేస్, మాట్లాడుతూ మానవ ఆహారం లో స్టాప్ నర్సెస్ ధర్నా చేశారు అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించడంలో ప్రభుత్వం మొండి వైఖరి చేస్తుందన్నారు. కేవలం 32 వేలకే కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు చాలీచాలని జీవితాలు అనుభవిస్తున్నారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ నర్స్ ఉద్యోగులు కోరుతున్న న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సమావేశంలో ఏ సి ఎస్ ఆర్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎం.రూత్ గ్రేస్, పి వేణు, వి లావణ్య ప్రియ, ఎం పావని తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టం 2009 పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 11)



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శివారు ప్రాంతమైన మాచవరంలో బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె. భరత్ చంద్ర ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాహక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కలిగించిన పారా లీగల్ వాలంటీర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడమే ఈ చట్టం యొక్క ఉద్దేశమని అన్నారు.బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం మేరకు పేద పిల్లలకు సైతం కార్పొరేట్ విద్యను అందించేందుకు అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని పేద విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కలిగించారు.విద్యాహక్కు చట్టం 2009 లోని సెక్షన్-10 ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల లోపు పిలల్లను పరిసర పాఠశాలలో చేర్పించడానికి ప్రతి తల్లిదండ్రి లేదా సంరక్షకుడు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. సెక్షన్-32 ప్రకారం విద్యాహక్కు చట్టం ఉల్లంఘనకు గురైన పక్షంలో ఎవరైనా స్థానిక ప్రభుత్వానికి ఫిర్యాదు చేయవచ్చునని తదితర అంశాలపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,జి ఎస్ అండ్ జీడీకే ఫౌండేషన్ చైర్మన్ గధం శ్యామ్యూల్ గెర్షోమ్, కోఆర్డినేటర్ పి.నవ కుమార్ పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో రూ.71,000లకు పలికిన జువిళ్ళ బావి వినాయక స్వామి లడ్డు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 11)

గిద్దలూరు పట్టణంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శర్మ వీధి జువ్విళ్ళ బావి వినాయక స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించగా వేలం పాటలు గిద్దలూరు పట్టణంలోని రికార్డు స్థాయిలో పలుకూరి ఆదినారాయణ రూ.71,000లకు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు. కమిటీ సభ్యులు ఆదినారాయణను మేళతాళాలతో ఇంటికి తీసుకుని వెళ్లారు.



# ఎన్టీఆర్ కాలనీలో గణనాథుని దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 11)

గిద్దలూరు పట్టణం, నంద్యాల రోడ్డులోని ఎన్టీఆర్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతిని బుధవారం గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కృష్ణ కిషోర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో భార్య డ్యూటీ చేస్తున్న భర్త డాక్టర్ భాషా

## పేషెంట్ల పై మానవత్వం లేని డాక్టర్ బాషా నిర్వాకాల పై సూపరింటిండెంట్‌కు ఫిర్యాదు చేసిన దళిత నేత నీలం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)




రిమ్స్ క్యాజువాలిటీ వార్డులో మధ్యాహ్నం డ్యూటీ నిర్వర్తించాల్సిన డాక్టర్ నజ్మా స్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఆమె భర్త డాక్టర్ బాషాపై సూపర్నెంట్ దుర్గాదేవికి దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. బుధవారం దళిత నేత నీలం నాగేంద్రరావు, మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్యలతో కలసి రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవితో ఆమె చాంబర్లో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ, డాక్టర్లను ప్రజలు కనిపించే దేవుళ్ళుగా చూస్తారని, కానీ డాక్టర్ బాషా వైద్య వృత్తికే కళంకంగా మారారన్నారు. డాక్టర్ భాషాకు మానవత్వం గానీ, తన విధుల పట్ల అంకిత భావం గానీ లేదన్నారు. విధి నిర్వహణలో కనీసం డాక్టర్ అనుకునేందుకు గుర్తుగా నేమ్ బోర్డు ఉన్న తెల్ల కోటు గాని, కనీసం స్టెతస్కోప్ గాని వేసుకోవటం లేదన్నారు. డాక్టర్ ఎవరో మెడికో ఎవరో పేషంట్లకు అర్థం కాని పరిస్థితి రిమ్స్ లో నెలకొందన్నారు. డాక్టర్ నజ్మ ప్రైవేటు వైద్యశాలలో పనిచేస్తుంటే ఆమె భర్త డాక్టర్ భాషా డాక్టర్ నజ్మా డ్యూటీ చేస్తున్నారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బల్లికురవ మండలం సూరేపల్లిలో అగ్రకులానికి చెందిన వ్యక్తులు దాడి చేసిన ఘటనలో,గాయపడిన దళిత మహిళ గోగులమూడి నాగేంద్రమ్మను మొదట అద్దంకి ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారని, నాగేంద్రమ్మను అద్దంకి డాక్టర్లు ఒంగోలు రిమ్స్ పంపిస్తే, డాక్టర్ బాషా నాగేంద్రమ్మను అడ్మిట్ చేసుకోలేదన్నారు. ఈ విషయం తెలిసి తాను వెళ్లి సూపరింటిండెంట్ ఫిర్యాదు చేస్తేగానీ అడ్మిషన్ ఇవ్వలేదన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులు గాయపడి రిమ్స్ కు వచ్చిన సమయంలో క్యాజువాలిటీలో భార్య డ్యూటీతో కలిపి రెండు డ్యూటీలు చేస్తున్న భాషా ఉన్న సందర్భాలలో, అవుట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు రాసుకునేందుకు సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో నమోదు అయిన క్రైమ్ నెంబర్ 342/24 కేసులో రిబ్స్ విరిగిన దళిత బాధితుడు మక్కెన వర కుమార్ పట్ల తేదీ 13 -5-2024న డ్యూటీ డాక్టర్ సునీల్ గవాస్కర్ కర్కశంగా ప్రవర్తించి, పేషెంట్‌ను, అతని సహాయకులుగా ఉన్న తల్లిని చెల్లిని తెల్లవారుజాము మూడున్నర గంటలకు రిమ్స్ నుంచి బలవంతంగా బయటికి గెంటి వేశారన్నారు. ఎస్సీల పట్ల రిమ్స్ లో వివక్ష కొనసాగుతుందని, భాషా వంటి ఒకరిద్దరు డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే, నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది సేవ చేస్తున్నారన్నారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చే ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులను రిమ్స్ లో అడ్మిట్ చేసుకోకుండా, ప్రైవేట్ హాస్పిటల్స్ ట్రీట్మెంట్ చేయించుకోవాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. మార్కాపురం నుంచి వచ్చిన దమ్ము నరసింహ కుమార్ అనే ఎస్సీ యువకుడిని హాస్పిటల్లో అడ్మిట్ చేసుకోలేదని, తాము వెళ్లి ప్రశ్నించాకనే అడ్మిషన్ ఇచ్చారన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల్ని నీరుగార్చే మాఫియా ప్రభుత్వ హాస్పిటల్లపై ప్రభావం చూపుతోందని, ఈ నేపథ్యంలోనే ఎస్సీ ఎస్టీ కేసుల్లోని ఫిర్యాదుదారుల పట్ల ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రత్యేకించి రిమ్స్ లో వివక్ష నిర్లక్ష్యం కొనసాగుతున్నాయని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ నజ్మా డ్యూటీని ఆమె భర్త డాక్టర్ బాషా నిర్వహిస్తున్న విషయం తాను కూడా గుర్తించానని, డాక్టర్ భాషా, డాక్టర్ నజ్మాలపై చర్యలు తీసుకుంటామని రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవి దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావుకు తెలిపారు.


# వైభవోపేతంగా రాములవారి గుడి వినాయక నిమజ్జనం






ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆశీర్వచనాలు అందుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. తదుపరి భారీగా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. భక్తులు వందల సంఖ్యలో పాల్గొని అన్నదానం స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ.50,116 లకు ఎల్ఐసి తిరుపతిరెడ్డి, గొలమారి విష్ణువర్ధన్‌రెడ్డిలు దక్కించుకున్నారు. వినాయక మండప కమిటీ వారిని శాలువాతో సత్కరించి వారికి లడ్డూను అందజేశారు. అదే విధంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించిన ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్, విగ్రహ దాత గొల్లా సురేష్ ను కూడా శాలువాతో సత్కరించారు. తదనంతరం స్వామి వారి నిమజ్జన కార్యక్రమం కాలేజీ రోడ్డు మీదుగా మెయిన్ రోడ్డు, పినాకిని బ్యాంకు వీధు, కాలేజీ రోడ్డు, నిర్మలా కాన్వెంట్ రోడ్డు మీదుగా చెరువు గట్టు వరకు ఈ నిమజ్జన కార్యక్రమం సాగింది. భక్తులు, చిన్నారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ని అత్యంత వైభవంగా, ఘనంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో వినాయకచవితి మండప కమిటీ సభ్యులు పుస్తెలమూరి శ్రీధర్ రెడ్డి, పాతకోట బాబుజి రెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, కే శ్యామ్ సుందర్, మాగులూరి సురేష్, సాయిరాం ప్రింటింగ్ ప్రెస్ శ్రీను, కె కృష్ణారావు, కిషోర్, అచ్యుత బాలయ్య, కల్లం కృష్ణారెడ్డి, గొలమారి విష్ణువర్ధన్‌రెడ్డి, యనమల ఆంజనేయులు, గొంట్ల సాయి, మారుతి, సానికొమ్ము వెంకటరెడ్డి, అంబటి ఓబులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


















# ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఉత్తమ ఉపాధ్యాయురాలు కొత్తపల్లి సుజాతకు ఘనంగా పౌర సన్మానం






(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 11)

కొమరోలు మండలంలోని అల్లినగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రకాశం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని ఉత్తమ ఉపాధ్యాయురాలు కొత్తపల్లి సుజాతను, అల్లినగరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు అన్ని వర్గాల ప్రజలు, పాఠశాల స్థలదాత మునగనూరి సావిత్రి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి మెంబర్ సారె వెంకట నాయుడు మాట్లాడుతూ గురుస్వామి కొత్తపల్లి సుజాత ఒకే పాఠశాల నుంచి పాఠశాల నుంచి ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. కొమరోలు మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య శ్రీనివాసులరెడ్డి దంపతులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠశాలను సర్వాంగ సుందరంగం తయారుచేసిన ప్రధానోపాధ్యాయులు గురుస్వామిని అభినందించారు. కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి సుజాత బోధిస్తున్న తెలుగు సబ్జెక్టు నందు విద్యార్థులు తొంబై తొమ్మిది మార్కులు సాధించడం కొత్తపల్లి సుజాత కృషి యొక్క ఫలితమని కొనియాడారు. అనంతరం సర్పంచ్ బంగారు రత్నాలు ఎంపిటిసి సభ్యులు రమణయ్య మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యానిగా చేరిన ఒక్క సంవత్సరంలోనే పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించదము పాఠశాల అభివృద్ధిలో అరవై మూడు సంవత్సరాల చరిత్ర తిరగ రాశారని పాఠశాలను సమూలంగా మార్చివేసి గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల మన్ననలను, మనసులను పొందారని,సుజాత కూడా మంచి ఉపాధ్యాయులని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు వెంకటరత్నం, రిటైర్డ్ డివై ఇవో అమరేశ్వర్, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మార్కా రెడ్డి, అల్లినగరం పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, సుబ్బరామయ్య, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, రామాంజనేయులు, అశ్విని కుమార్, జన విజ్ఞాన వేదిక నాయకులు విశ్వరూపం అల్లూరయ్య, అల్లినగరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అల్లినగరం కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, కొమరోలు మండల విద్యాశాఖ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

# వరద బాధితులకు పొన్నలూరు మండల తెలుగు తమ్ముళ్ల విరాళాలు

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌ని కలిసి చెక్కులు అందజేసిన నాయకులు**



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 11)

విజయవాడ వరద బాధితులకు కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా విరాళాలు అందజేశారు. బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి చెక్కులు అందజేశారు. పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ తరపున రూ. 5,80,000, పైరెడ్డిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున



రూ.81,000, పసల వెంకట్రావు రూ. 50,000, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఎనికపాటి కృష్ణ రూ.50,000 చెక్కులను అందజేశారు. చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టానికి ఉడతా భక్తిగా తమ వంతు సాయం చేశామన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన నాయకులు, కార్యకర్తలను నారా లోకేష్ అభినందించారు. అనంతరం డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య మాట్లాడుతూ...సమాజ సేవ చేయడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని, మానవతా దృక్పథంతో ముందుకొచ్చి వరద బాధితులకు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.

# గిరిజనుల అభివృద్ధే లక్ష్యం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు,పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 11)

గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహ అభియాన్ (పీఎం జన్ మన్) పథకాన్ని జిల్లాలో పటిష్ఠంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. దోర్నాల మండలంలోని చిన్నగుడిపాడు గ్రామ సమీపంలోని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్‌లో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహ అభియాన్ (పీఎం జన్ మన్) పథకం అమలుపై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని, శాఖలు వారీగా చేపట్టిన పనులు, చర్యల పురోగతిపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో గిరిజనులు, చెంచులు నివసిస్తున్న హాబిటేషనల్లో సురక్షితమైన గృహాలు , స్వచ్ఛమైన త్రాగునీరు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకాహారం, రహదారి మరియు టెలికమ్యూనికేషన్స్ కనెక్టివిటీ, అలాగే స్థిరమైన జీవనోపాధికి అవకాశాలతో వివిధ శాఖలకు సంబంధించిన 11 ఇండికేటర్స్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ ఇండికేటర్స్‌ను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకొంటూ, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగులాడేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా చేపట్టిన పనులను క్షేత్ర స్థాయిలో ఎంపిడిఓలు పరిశీలించాలన్నారు. గిరిజనులు వంద శాతం ఆధార్ కార్డులు కలిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పీఎం జన్ మన్ పథకం లక్ష్యాన్ని, ముఖ్య ఉద్దేశ్యంను గిరిజనులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిటి ప్రత్యేక అధికారి కె. నాగరాజు, ఐటిడిఏ పీఓ సురేష్ కుమార్, డిటిడబ్ల్యూఓ జగన్నాధ రావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసుంధర, ఐసిడిఎస్ పిడి మాధురి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస రావు,హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, లీడ్ జిల్లా మేనేజర్ రమేష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజామృతంతో విత్తన శుద్ధి మొక్క ఎదుగుదలకు ప్రాధాన్యత



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, సెప్టెంబర్ 11)

మండల పరిధిలోని కందులూరు గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయ విభాగం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన విత్తన శుద్ధి కార్యక్రమం గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా మొక్క ఎదుగుదల లక్షణాలు దాని అభివృద్ధి ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు గ్రామ రైతులకు తెలియజేశారు. వరి విత్తనాలకు బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం జరిగింది విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల ఉపయోగాలు గురించి ప్రకృతి వ్యవసాయం ఐ సి ఆర్ పి సుజాత రైతులకు పలు విధాలుగా వివరించి తెలిపారు. అంతేగాక పంట వేసే ముందు అన్ని రకాల విత్తనాలకు కూడా విత్తన శుద్ధి శాల అవసరం అని ఆమె చెప్పడం జరిగింది విత్తన శు ద్ధి చేసుకోవడం వల్ల భూమి నుంచి విత్తనం నుంచి సక్రమించి తెగుళ్లను పూర్తిస్థాయిలో అరికట్టవచ్చు అని ఆమె అన్నారు అంతేకాకుండా మొలక శాతం బాగా రావడానికి బీజామృతం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె రైతులకు తెలియజేశారు రైతు సోదరులు అందరూ కూడా అన్ని రకాల పంటలకు బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవాలని ఆమె ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క రైతుకు అర్థమయ్యే విధంగా తెలిపారు. మనం మన ఇంటి ఆవరణలోనే తయారు చేసుకోవచ్చు. ఇది విత్తనాలు వేసే సమయం 12 గంటల ముందు తయారు చేసుకుంటే సరిపోతుందని రైతులకు సూచించడం జరిగింది. ఇది తయారు చేసుకోవడానికి ఎటువంటి ఖర్చు ఉండదన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్చార్జి విజయలక్ష్మి ఐసి ఆర్‌పిలు హరిత జోష్నా శృతి త్రివేణి , కందులూరు గ్రామ రైతు సోదరులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరవ్వటం అధికారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల పార్టీ రామరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, రామ్ శెట్టి దాసయ్య, సామూహికంగా వరి విత్తనాలకు బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం మంచిదని వారు కూడా తెలిపారు. ఈయన్ని ఏమైనాప్పటికీ కందులూరు గ్రామంలో బుధవారం నాడు నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు ఈ కార్యక్రమం ఇక్కడ నిర్వహించడం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్క రైతు అధికారులపై ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు.

# గణపతి నిమజ్జనోత్సవాలలో పాల్గొన్న బీజేపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 11)

పట్టణంలోని నల్ల బండ బజార్ లో బుధవారం గణపతి నిమజ్జనం పట్టణ మైనార్టీ అధ్యక్షులు నజీర్ ఆధ్వర్యంలో జరిగింది. కార్య క్రమానికి ముఖ్య అతిథిలు గా పాల్గొన్న గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, కృష్ణా స్టూడియో కృష్ణ పాల్గొనడం జరిగింది. లడ్డు వెలంపాటలో షరీఫ్, నజీర్ రూ.33,800 వేలం పాటలో సొంతం చేసుకోవడం జరిగింది.

# తపాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 11)

భారత ప్రభుత్వము పోస్ట్ఆఫీస్‌లలో ప్రవేశపెట్టిన సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలను గుర్తించి, ప్రశంసించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గిద్దలూరు ప్రధాన తపాలా కార్యాలయంలో బుధవారం జరిగిన "డాక్ చౌపాల్" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామ్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. పొదుపు పథకాలు, బ్యాంకులకు దీటుగా, అనేక ఇతర పథకాల ద్వారా ఆకర్షణీయమైన వడ్డీలతో ప్రజలకు అనేక సేవలు అందించటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు సర్కిల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీనివాసులు, గిద్దలూరు బజార్ పోస్ట్ మాస్టర్ జి. శ్రీనివాసరావు, గిద్దలూరు, గిద్దలూరు ప్రధాన పోస్ట్ ఆఫీస్ ఇన్చార్జి పోస్ట్ మాస్టర్ అల్లం రవి, గిద్దలూరు, రాచర్ల , ముండ్లపాడు సబ్ ఆఫీస్ పరిధిలోని గ్రామీణ ప్రాంత పోస్టల్ ఉద్యోగులు, పోస్టల్ ఏజెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.

# అంబవరం గ్రామంలో వినాయక లడ్డుపాట రూ.83,500



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 11)

మండలంలోని అంబవరం గ్రామంలోని బొడ్రాయి యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా వినాయక స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును వేలం పాటలో ఇసిరెడ్డి బాల వెంకట్‌రెడ్డి రికార్డు ధర రూ.83,500లకు కైవసం చేసుకున్నారు. లడ్డుపాటను కైవసం చేసుకున్న దంపతులను నిర్వాహకులు అభినందించారు.

# గురిజాల విజయమ్మకు పలువురి నివాళి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 11)

గురిజాల విజయమ్మ పార్థివ దేహానికి కనిగిరి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గూడూరి లింకన్, ప్రకాశం జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు, శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు మాదిగ, గురిజాల థామస్, గురిజాల నరసింహారావు( కనిగిరి )గురిజాల రమేష్, గురిజాల నరసింహారావు (పొదిలి), గురిజాల కిరణ్ (మేదరమిట్ల) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గురిజాల విజయమ్మ మంగళవారం తమ స్వగ్రామమైన భూతంవారిపల్లిలో స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 11)**
మండలంలోని చాట్లమడ అగ్రహారం గ్రామంలో బుధవారం గ్రామంలో వైసీపీ పార్టీ నాయకులు వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేకంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కాయ, కర్పూరాలు సమర్పించి పూజలు చేశారు. ఈ నేపథ్యంలో చాట్లమాడ అగ్రహారం గ్రామంలో వీధి, వీధినా వినాయకుని ఊరేగిస్తున్న నేపథ్యంలో ప్రత్యేకంగా ఎమ్మెల్యే పాల్గొని ఉత్సవాన్ని తిలకించారు. గ్రామంలో నాయకులు, కార్యకర్తలు జై చంద్రశేఖర్ జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చంద్రశేఖర్ తో గ్రామస్తులు మహిళలు ఫోటోలు దిగడానికి పెద్ద ఎత్తున మహిళలు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, నాయకులు సేనారెడ్డి, సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు షేక్ బుజ్జి, యువజన విభాగ యూత్ అధ్యక్షులు దినేష్, దుద్యాల వెంకటరెడ్డి, రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఉలవపాడు రిటైర్డ్ టీచర్ కే సుబ్బారెడ్డి ఆర్థిక సాయం అందజేత




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 11)**
ఉలవపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఎంఈఓ పివి రమణయ్యకి ఉలవపాడు రిటైర్డ్ టీచర్ మనసున్న మారాజు కే. సుబ్బారెడ్డి విజయవాడ వరద బాధితుల సహాయార్థం తన వంతు సాయంగా సీఎం రిలీఫ్ ఫండ్కి 30 వేల రూపాయలు చెక్కును అందచేయాలని ఎంఈఓ రమణయ్యకు ఎంఈఓ కార్యాలయంలో ఆయన అందజేశారు. విరాళము అందించిన ఆయనకు. విద్యాశాఖ తరఫున ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణయ్య, ఉపాధ్యాయులు, పి చంద్ర అనిల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 11)**
మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్లో గల మాజీ మంత్రి డాక్టర్ ఆదిములపు సురేష్ అపార్ట్మెంట్ నిర్మాణంలో ఓ కార్మికుడు బుధవారం పనిచేస్తుండగా కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడి మృతి చెందారు. వైద్యశాలకు తరలిస్తుండగా చనిపోయినట్లు సమాచారం. మృతుడు కొనకనమిట్ల మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన బండారు వెంకట్రావు (21)గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేస్తే దర్యాప్తు చేస్తున్నారు. మరో ఇరువురికి గాయాలు కావడంతో వారికి వైద్యులు చికిత్స అందజేశారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

- కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు హాజరు
- భక్తులు, విగ్రహ నిర్వాహకులు, విగ్రహాలతో కిటకిటలాడిన ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం గణేష్ ఘాట్
- భారీ పోలీస్ బందోబస్తు
- భారీగా తరలివచ్చిన విగ్రహాలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)**
నెల్లూరు పట్టణంలోని నెల్లూరు గ్రామ దేవత ఇరుకల పరమేశ్వరి దేవస్థానం సమీపంలోని గణేష్ ఘాట్‌లో భక్తులు, విగ్రహాల కమిటీ నిర్వాహకులు, భారీ విగ్రహాలతో కిటకిటలాడింది. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బుధవారం ఐదో రోజు కావడంతో పట్టణంలోని 50 శాతం పైన పెద్ద విగ్రహాలన్నీ విగ్రహ నిర్వాకులు భక్తిశ్రద్ధలతో పూజించిన గణేష్ నిమజ్జనా కార్యక్రమం చేపట్టారు. జై గణేష్ మహారాజ్ అంటూ ఘటంతా భక్తులు, విగ్రహ నిర్వాహకులు గణేష్ నామస్వరనతో మారు మ్రోగిపోయింది. ఈ అంగరంగ వైభవ నిమజ్జనా కార్యక్రమానికి ఒక పట్టణంలోని ప్రజలే కాక, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. అయితే ముందు జాగ్రత్తగా వచ్చే భక్తులకు. విగ్రహ కమిటీ సభ్యులకు ఎలాంటి ఆటంకం కలగకుండా గత 15 రోజులు ముందు నుంచే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపర్డెంట్, జిల్లా అధికార యంత్రాంగం దీనిపై ప్రత్యేక




దృష్టి సాధించారు. ప్రతిరోజు కూడా కలెక్టర్, ఎస్పీ, రూరల్ శాసనసభ్యులు ఈ విషయంపై పర్యవేక్షిస్తూనే ఉన్నారు.

**ట్రాఫిక్ ను దారి మళ్లించిన పోలీసు యంత్రాంగం.....**
ఇరుకల పరమేశ్వరి దేవస్థానం సమీపములోని గణేష్ ఘాట్‌లో బుధవారం నిమజ్జన కార్యక్రమం ఉండడంతో నెల్లూరు నుంచి



జొన్నవాడకు వెళ్లే మార్గంలో బుధవారం నుండి గురువారం వరకు పోలీసులు ట్రాఫిక్ ను దారి మళ్లించారు. పట్టణంలోని పెట్రోల్ బంకు, పాత మున్సిపల్ కార్యాలయం నుంచి జొన్నవాడ వైపు వెళ్లే, బుచ్చి నుంచి జొన్నవాడ మీదుగా నెల్లూరుకు వచ్చే వాహనాలను రాకపోకలను నిషేధించారు.

# గణేష్ నిమజ్జనం, గంగా హారతి నిర్వహణకు పటిష్ట బందోబస్తు

### ఏర్పాటుతో జిల్లా పోలీసు యంత్రాంగం సన్నద్ధం
### జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)**
గణేష్ నిమజ్జనం, గంగా హారతి నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. 5 వ రోజు సందర్భంగా ఎక్కువ మోతాదులో వినాయక విగ్రహాల నిమజ్జనం, గంగా హారతి, మహిళలతో శోభయాత్ర, సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి కావున ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గల నిమజ్జన ప్రదేశం వద్ద భద్రతా పరంగా తీసుకున్న పటిష్ట చర్యలను జిల్లా యస్.పి పరిశీలించారు. బారికేడ్ల ఏర్పాటు, నాటు పడవలు, సీసీ కెమెరాల పనితీరు, వినాయక విగ్రహాల ఊరేగింపు రాకపోకల దారులు, చిన్న, పెద్ద ఎత్తు గల విగ్రహాల నిమజ్జన ప్రాంతాలు, హారతి, భక్తుల రద్దీ, ప్రసాదాల వితరణ, వాహనాల పార్కింగ్, గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచుకొని, విగ్రహాలను ఎత్తే భారీ క్రేన్లను దానికి సంబందించిన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం ప్రాంతంలో పిల్లలు, వృద్ధులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జన ప్రాంతంలో లైటింగ్, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచనలు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు.. ట్రాఫిక్ డైవర్షన్‌నకు ప్రజలు, వాహనదారులు సహకరించాలని సూచించారు. ఇందుకు తగ్గట్టుగానే జిల్లా పోలీసుశాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేశామన్నారు. నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు, శాంతి కమిటీలు సంయుక్తంగా పోలీసు వారి నియమనిబంధనలు తప్పక పాటించాలని, నిర్దేశిత ప్రదేశాలు, సమయాల్లోనే నిమజ్జనాలు పూర్తి చేయాలని సూచించారు. వినాయక విగ్రహాల వద్ద నిమజ్జనం ఊరేగింపు సమయంలో కొత్త వారు గాని, అనుమానిత వస్తువులు గాని ఉన్నచో వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసు అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు టౌన్ డీఎస్పీ, చిన్నబజార్ సీఐ, సౌత్ ట్రాఫిక్ సీఐలు, ఎస్బీ సీఐలు, కమిటీ నిర్వాహకులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దాతల సహాయం మరువలేనిది

### ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
### బాధితుల సహాయార్థం వచ్చిన విరాళాల చెక్కులను మంత్రి నారాయణకి అందజేత
### విరాళాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)**
వరద బాధితులకు సహాయం చేయాలన్న సీఎం చంద్రబాబు పిలుపు మేరకు సీఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున దాతలు విరాళాలు అందిస్తున్నారు. అందులో భాగంగా బుచ్చి మండలం నాయకులు, వ్యాపార వేత్తలు రూ.4 లక్షల రూపాయలు విరాళం చెక్కును బుధవారం విజయవాడలో కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి అందించారు. విరాళాలు అందించిన వారిలో బుచ్చిరెడ్డిపాలెం వవ్వేరు బ్యాంక్ మాజీ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి, జెడ్పీటీసీ సూరా ప్రదీప 50 వేలు, దామరమడుగు జక్కా వెంకయ్య చారిటెబుల్ ట్రస్ట్ తరఫున సుంకర అధినారయణ, బెల్లకొండ లక్ష్మయ్య 2 లక్షలు, రేబాల గ్రామం ఎమ్ .కే రియల్ ఎస్టేట్ తరఫున భువనేశ్వర్ మురళి కృష్ణ, దర్శి మాల కొండయ్య, మారంపూడి జగదీష్ 1.5 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్‌కు అందించారు. ఈ నేపథ్యంలో సంబంధిత చెక్కులను దాతల తరఫున ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు.. రాష్ట్ర పురపాలక శాఖమంత్రి పొంగూరు నారాయణకి అందించారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల పక్షాన నిలబడిన నాయకులకు, వ్యాపారులకు ఎమ్మెల్యేగారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నాయకులు ముంగమూరు చైతన్య, హనీష్, బెజవాడ వంశీరెడ్డి తదితరులు ఉన్నారు.

# మోపాడు చెరువు చేపల కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి

### చేపల కోసం ఐదు అడుగుల మేర నీటిని విడుదల చేసిన దుండగులు
### కంబాలదిన్నె మెయిన్ కెనాల్‌కు గండి
### కోతకు గురైన దళితుల పొలాలు
### ఇరిగేషన్ ఎస్ఈ కి వినతి పత్రం అందజేసిన సిపిఐ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)**
చేపలు పట్టడం కోసం కొందరు వ్యక్తులు మోపాడు చెరువులోని నీటిని అక్రమంగా విడుదల చేసి దళితుల భూములను ధ్వంసం చేస్తున్నారని, ఎటువంటి అనుమతులు లేకుండా నీటిని విడుదల చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఇరిగేషన్ ఎస్ఈ కి వినతి పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా మోపాడు చెరువులో చేపల కాంట్రాక్టర్ల దౌర్జన్యాలపై సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఎస్ ఈ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలలో ఉన్న వర్షాధారిత చెరువు అయిన మోపాడు చెరువులో నీరు చేరటం అంతటా మాత్రమే అని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులో తొమ్మిది అడుగుల మేర నీరు చేరిందన్నారు. అయితే చెరువులో చేపలు పట్టేందుకు చేపల కాంట్రాక్టర్లు నీటిని అక్రమంగా మొదటి తూము ద్వారా వదిలి, కంబాల దీన్నె మెయిన్ కెనాల్ కు గండి కొట్టారన్నారు. లక్ష్మీ నరసింహ పురం వద్ద కెనాల్ కు గడ్డి కొట్టి ఉత్తర వైపు కిలోమీటర్ వరకు ప్రొక్లైన్ తో కాలువ తీసి పొలాల వైపు నీళ్లు మళ్ళించారన్నారు. గ్రామానికి చెందిన ఎస్సి, మైనార్టీలకు చెందిన పొలాలలో నీరు నిలబడి, కోతకు గురయ్యాయి అన్నారు. ఇదేమని ప్రశ్నించే రైతులను అంతా డిపార్ట్మెంట్ వారే చేశారని, ఏదైనా అభ్యంతరాలు ఉంటే వారిని అడగాలని దౌర్జన్యం చేస్తున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి నీటిని అక్రమంగా విడుదల చేసిన వారిపై చట్టా పరంగా చర్యలు తీసుకోవాలని, కెనాల్కు గండి కొట్టిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. దీంతో స్పందించిన ఇరిగేషన్ ఎస్ ఈ మాట్లాడుతూ వెంటనే గండి కుడిచేందుకు చర్యలు తీసుకుంటామని, చెరువులో నీటిని నిలిపి, రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకట్రావు, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి కదలిన గణనాథులు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 11) మండల కేంద్రమైన తర్లుపాడులోని మెయిన్ బజార్లలో వినాయక చవితి సందర్భంగాగణేష్యూత్, ఆర్యవైశ్య యూత్,యాదవ యూత్ ల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలు వెలుపడ్డాయి. సుమారు అయిదు రోజులపాటు భక్తులు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఐదో రోజు సాయంత్రం స్థానిక బొడిచర్ల వద్ద ఉన్న గుల్ల కమ్మ లో నిమజ్జనానికి బయలుదేరాయి. ఈ సందర్భంగా ఆయా యూత్‌ల ఆధ్వర్యంలో లడ్డుల వేలం పాటలు ఘన ఘనంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు అన్ని యూత్‌ల వారు అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ ఈ ఉత్సవాలలో ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అన్ని యూత్ సంఘ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంజీవరెడ్డి నగర్‌లో వినాయక స్వామి లడ్డు రూ.1,51,116



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 11) పట్టణంలోని సంజీవరెడ్డి నగర్‌లో హెచ్‌డియఫ్‌సీ బ్యాంకు వద్ద గత 5 రోజులుగా జరుగుతున్న గణేష్ ఉత్సవాలు బుధవారం ముగిశాయి. కమిటీ సభ్యులు ఇక్కడ ఉత్సవాలు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో అబ్బు ఓబయ్య రూ.1,51,126కు గణపతి లడ్డును కైవసం చేసుకున్నారు.

## ఎస్ఐ, కమిషనర్‌ను సత్కరించిన తెలుగుయువత అధ్యక్షులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పొదిలి ఎస్ఐ వి వేమనను, నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులును బుధవారం పొదిలి మండల తెలుగుయువత అధ్యక్షులు పోపూరి నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దంతులూరి వెంకట్రావు ఉన్నారు.

## ఘనంగా గణనాథుని నిమజ్జనం

గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని పూజలు నిర్వహించిన సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 11) మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీలో ఏర్పాటు చేసిన గణపయ్య విగ్రహం అశేష పూజలను అందుకుంది. అనంతరం ఘనంగా నిమజ్జనం జరుపుకుంది ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి దంపతులు వినాయకుని వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను గణపయ్య అవిఘ్నాలు తొలగించి అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని గణనాథుని వేడుకున్నామని తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో సైకం స్వర్ణ ఏడుకొండలు, సైకం శివ, సైకం మాలకొండారెడ్డి, మీసాల నారాయణయాదవ్ , పిల్లి కృష్ణ రెడ్డి , మడతల సూర్యనారాయణ రెడ్డి, మీసాల రవి యాదవ్ , తమ్మనేని శివకోటి రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు అభినందనలు తెలిపిన హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్








(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11) సేవే పరమార్ధంగా భావించే మనస్తత్వం కేవలం కొద్ది మందిలో మాత్రమే ఉంటుంది. . సమాజానికి తమ వంతుగా ఏమి చేశాం అనేది ముఖ్యం. ఆ దృఢ సంకల్పంతో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కరిముల్లా బేగ్ హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవ సంస్థ ను ఏర్పాటు చేసి ఎంతోమంది పేదలకు.. నిరుపేదలకు ప్రతి సంవత్సరం లక్ష లాది రూపాయలు వెచ్చించి వివిధ రూపాల్లో సేవలందిస్తున్నారు. అలాంటి మంచి దాతృత్వం కలిగిన స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ పలువురికి ఆదర్శంగా నిలిచారు. బుధవారం ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు.. సబ్ ఇన్స్పెక్టర్ వి.వేమన. పొదిలి నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులను సంస్థ కమిటీ సభ్యులతో కలిసి కరీముల్లా బేగ్ వారందరికీ శా లువలు ..పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కరీముల్లా బేగ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు కరీముల్లా బేగును ప్రత్యేకంగా అభినందించారు. మీలాంటి సేవా దృక్పథం కలిగిన వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని వారు కొనియాడారు. అధికారులను అభినందించిన వారిలో షేక్ షబ్బీర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), రబ్బానీ, మౌలా, గౌసుముహిద్దీన్, జమీర్, సుధీర్, తదితరులు ఉన్నారు.

## బీజేపీ అఖిల భారత కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడుని కలిసిన డాక్టర్ తాజుద్దీన్



(షణ్ముఖ వెలుగు, గూడూరు, సెప్టెంబర్ 11) తిరుపతి జిల్లా గూడూరు బీజేపీ అఖిల భారత కిసాన్ మూర్చ ఉపాధ్యక్షులు సన్నపు రెడ్డి సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్, సభ్యులు. ఈ సందర్భంగా సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ దేశ్‌కి నేత అయిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరిట చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి వేనలేని సేవా కార్యక్రమాలు చేపట్టిన 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండాలని మనసారా కోరుతూ తప్పక ఈ సేవా కార్యక్రమాల్లో నా వంతు సహకరాలు తప్పక ఉంటాయనీ ఆయన పేర్కొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్ బాధితుడకు అప్పగించిన పోలీసులు

పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11) చేకూరపాడు గ్రామానికి చెందిన దార కోటేశ్వరరావు తన గ్రామం నుండి ఒంగోలుకు తన టీవీఎస్ ఎక్సెల్ పై సొంత పనిపై వస్తుండగా తనతో తెచ్చుకున్న బ్యాగు పొరపాటున బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద జారి కింద పడగా ఇంతలో దారిలో వెళుతున్న ఒంగోలు కమ్మ పాలెంనకు చెందిన మానేపల్లి దుర్గా మల్లేశ్వరరావు గమనించి ఒంగోలు 2 టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించగా, ఒంగోలు టూ టౌన్ సిఐ మేడ శ్రీనివాసరావు పోగొట్టుకున్న వ్యక్తి అడ్రస్‌ను కనుగొని అతనిని పిలిపించి బ్యాగు అందజేయడంతో పాటు అందులో ఉన్న గోల్డ్ చైను అప్పగించారు. పోగొట్టుకున్న వ్యక్తి పోలీసులకు బ్యాగ్ అప్పగించిన వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు 2 టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు, రైటర్ విప్పర్ల వెంకట్రావు పాల్గొన్నారు.

## జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ మార్మోగిన గణేష్ ఘాట్



భక్తులతో కిక్కిరిసిన గణేష్ ఘాట్

మహిళా శోభాయాత్ర, గంగా హారతి కార్యక్రమాలతో హోరెత్తిన గణేష్ ఘాట్

విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11) హర హర మహాదేవ్ శంభో శంకర జై బోలో గణేష్ మహరాజ్ కి జై.. అంటూ మారుమ్రోగిన గణేష్ ఘాట్. భక్తులతో కిక్కిరిసిన గణేష్ ఘాట్ మహిళా శోభాయాత్ర, గంగా హారతి కార్యక్రమాలతో హోరెత్తిన గణేష్ ఘాట్. గణేష్ ఘాట్ లో అత్యంత వైభవంగా సామూహిక నిమజ్జన కార్యక్రమం జరిగింది. నెల్లూరు గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి పాదాల చెంత అత్యంత అద్భుతంగా సామూహిక నిమజ్జన కార్యక్రమ నిర్వహణకు సహకరించిన జిల్లా అధికార యంత్రాంగానికి నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## అత్యాచారానికి గురైన మైనర్ బాలిక కుటుంబాన్ని పరామర్శించిన సిడిపిఓ అరుణ

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 11)



మండల పరిధిలోని మన్నేటికోట శంకర్ నగర్ ఎస్టీ కాలనీలో ఈ నెల తొమ్మిదవ తేదీ వరసకు బాబాయి అయిన ఒక కామాంధుడు చేతిలో బలైన మైనర్ బాలికపై జరిగిన అత్యాచార సంఘటన గురించి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆదేశాల మేరకు బుధవారం ఉలవపాడు సిడిపిఓ అరుణ, సూపర్వైజర్ అంజమ్మ, ఐసిడిఎస్ సిబ్బంది, సఖి సిబ్బంది బాధితురాలు ఉంటున్న ఏరియాకి వెళ్లి బాధితురాలతో మరియు తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు సేకరించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఆడపిల్లలను వంటరిగా ఎక్కడికి పంపించవద్దని వారిపట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిడిపిఓ తెలియజేశారు. పాపను హాస్టల్లో చేర్పించవలసిందిగా తల్లిదండ్రులకు తెలియపరచడం జరిగింది. బాధితరాలుకు ప్రభుత్వం నుండి అందవలసిన ఆర్థిక సాయం అందిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ, సూపర్వైజర్ అంజమ్మ, ఐసిడిఎస్ సిబ్బంది, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 3వ రోజు విజయవాడలో వరద ముంపుకు గురైన 5వ డివిజన్‌లో స్థానిక నాయకులతో కలిసి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పర్యటించారు. డివిజన్‌లో బాధితులకు అభ్యర్థన మేరకు ఒంగోలు నుండి 10,000 వేల వాటర్ బాటల్స్ ఒక్క లారీలో విజయవాడకు పంపడం జరిగింది. వాటిని శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ 5వ డివిజన్ నందు భాదితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పొదిలి ఎస్ఐ వి వేమనని మర్యాదపూర్వకంగా కలిసిన మాదిరెడ్డిపాలెం నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11) పొదిలి ఎస్ఐ వి వేమనని బుధవారం మాదిరెడ్డిపాలెం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డిపాలెం నాయకులు అనికాళ్ళ ఈశ్వర్‌రెడ్డి, మీగడ చిన్న ఓబుల్‌రెడ్డి, కామునూరి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com


## ఇప్పగుంట గ్రామ సమస్యలు తెలుసుకున్న జనసేన కొండపి నియోజకవర్గ ఇన్చార్జి కనపర్తి మనోజ్ కుమార్

### విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని హామీ



**(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 11)**
కొండపి నియోజకవర్గంలో పొన్నలూరు మండలంలో ఇప్పగుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో విద్యుత్తు ట్రాన్స్ఫరం ఒక్కటే ఉండటం వలన విద్యుత్ సరఫరా సరిపోవడం లేదు. ఇంట్లో కరెంటు ఉన్న ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిజ్లు పనిచేయవు. గత ఐదేళ్ల నుంచి అధికారుల చుట్టూ గ్రామస్తులు తిరిగి తిరిగి కాళ్లు అరిగిపోయాయి తప్ప ప్రయోజనం లేదు. జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ వెంటనే స్పందించి బుధవారం ఇప్పగుంట గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే పొన్నలూరు విద్యుత్ అధికారి రమేష్ బాబు దృష్టికి ఈ సమస్యను తెలియజేయడం జరిగింది. 15 రోజుల్లో మరో ట్రాన్స్ఫారం కూడా ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని రమేష్ బాబు తెలిపారు. అధికారులు తమ విధులను బాధ్యతగా సక్రమంగా నిర్వహించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉమ్మడి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు మంచి పేరు తీసుకుని రావాలని కోరుకుంటున్నట్లు కనపర్తి మనోజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపతిని ఘనంగా సన్మానించిన డిసిసి అధ్యక్షులు సైదా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)**
మూడోసారి రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియామకం పొందిన శ్రీపతి ప్రకాశంను ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి పూలమాల శుభాకాంక్షలు తెలిపారు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులు షేక్ సైదా, సంతనూతలపాడు కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పాలపర్తి విజేష్ రాజ్ ,యువజన కాంగ్రెస్ నాయకుడు కృష్ణారెడ్డి. అనంతరం పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సైదా కిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు అందరిని ఒక తాటిపై తేవాలని అందరినీ కలుపుకుపోవాలని డిసిసి అధ్యక్షులు సైదా కి తెలియజేశారు.ఒక మైనారిటీ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం పిసిసి అధ్యక్షురాలు షర్మిల అమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి





**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 11)**
ఇటీవల అనారోగ్యానికి గురైన ఒంటేరు నాగేశ్వరావును బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు. మండలంలోని హసనాబాద్ గ్రామానికి చెందిన వైసిపి కో-కన్వీనర్ ఒంటేరు నాగేశ్వరావును యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్,వైసిపి నాయకులు పరామర్శించారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న ఒంటేరు నాగేశ్వరరావును ఎమ్మెల్యే, వైసీపీ నాయకులతో కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్,గుమ్మ ఎల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ యక్కంటి వెంకటేశ్వర రెడ్డి, వెన్నా వెంకీ రెడ్డి, వెన్నా వెంకటేశ్వర రెడ్డి,రావిక్రింది రామారావు, జంకె సుబ్బారెడ్డి, వైసిపి నాయకుల, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన బీద మస్తాన్‌రావు

### ఆప్యాయతగా పలుకరించి టిడిపి కండవా గప్పిన టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
### పార్టీలోకి తిరిగి రావటం తన సొంత ఇంటికి వచ్చినట్లు ఉందన్న బీద మస్తాన్‌రావు
### అందరూ సమిష్టిగా కలిసి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్న చంద్రబాబు




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)**
రాజ్యసభ మాజీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు, బీసీ నాయకుడు బీద మస్తాన్ రావు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీకి, ఆ పార్టీ తరఫున ఎన్నికైన రాజ్యసభ పదవికి బీద మస్తాన్ రావు గత కొన్ని రోజుల కిందట రాజీనామా చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో ఆయన కలసి మాట్లాడారు. ఆయన పిలుపుమేరకు బుధవారం చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గతంలో మీరు పార్టీలో ఉన్న సమయంలో బీసీ ఎమ్మెల్యేల సంఖ్య తక్కువగా ఉన్నందున మిమ్ములను రాజ్యసభ కు పంపలేకపోయాను. ఒక బీసీ నాయకుడిగా మరల తిరిగి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీ సోదరుడు బీద రవిచంద్ర పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి హెూదాలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఇరువురు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కూడా లేదా మస్తాన్‌రావు కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తిరిగి పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కాగా మస్తాన్ రావుకు రాజ్యసభ పదవికి ఇంకా నాలుగు సంవత్సరాలు టైం ఉంది. అయినా ఆ పదవికి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న పదవులకు అక్టోబర్లో రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. తిరిగి టిడిపి తరఫున రాజ్యసభకు ఎన్నికయ్యే అవకాశం ఉంది.

**సొంత ఇంటికి వచ్చాను అన్న ఆనందం బీద మస్తాన్‌రావు**

పార్టీలో చేరిన బీద మస్తాన్ రావు మాట్లాడుతూ తాను సొంత ఇంటికి వచ్చాను అన్న సంతోషం ఉందన్నారు. జిల్లాలో మిగతా నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన చెప్పారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

### లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 11)**
మండలంలోని వగ్గంపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి శంకర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. బుధవారం బైరెడ్డి శంకర్ రెడ్డి నివాసంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొని బైరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జరిగిన నష్టం ఎవరు తీర్చలేనిది అని అన్నారు. కానీ మేమంతా మీ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. వైసీపీ పార్టీ మీకు అన్ని విధాల సహాయ పడుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ చాంద్ బాషా, కేతు బ్రహ్మారెడ్డి, వెంకట్ రెడ్డి, ఎలిక అచ్చయ్య, రెక్కల వెంకటేశ్వర రెడ్డి, తురకపల్లి సర్పంచ్ రవీంద్రారెడ్డి, వైసిపి నాయకులు బ్రహ్మారెడ్డి, పనింద్ర రెడ్డి, పుట్లూరి రవీంద్రారెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, పలువురు పామూరు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నాగేశ్వర ఆయుర్వేదిక్ రూ.లక్ష సాయం

### మంత్రి సత్యకుమార్‌కు అందజేత




**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 11)**
విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కి నాగేశ్వర ఆయుర్వేదిక్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల నాగేష్, బిజెపి జిల్లా నాయకులు లక్ష రూపాయల చెక్కు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వర్‌ను మంత్రి సత్యకుమార్ అభినందించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు, గిద్దలూరు నియోజకవర్గం కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, కో- కన్వీనర్ గుమ్మ రాముడు, రాచర్ల మండల బిజెపి నాయకులు పులి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ కేర్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ప్రకాశం జిల్లా పబ్లిక్ రిలేటివ్ ఆఫీసర్‌గా కోపిల రాజేష్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11)**
కోపిల రాజేష్ హ్యూమన్ కేర్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ప్రకాశం జిల్లా పబ్లిక్ రిలేటివ్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఒంగోలులో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ కేర్ హ్యూమన్ ప్రొటెక్షన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ జోసెఫ్, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ అమాలోపావార్ రాణి, హైకోర్టు అడవేకేట్ డాక్టర్ మురళి రామానుజ దశన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్, ఎం సామ్యూల్ శేఖర్, ఆంధ్ర సెక్రెటరీ డాక్టర్ కె సామ్రాట్, ప్రకాశం జిల్లా సెక్రటరీ గుమ్మా జాషువా పాల్గొన్నారు. వీరి చేతుల మీదగా పురస్కారాన్ని అందుకున్నారు.

## దివ్యాంగులకు చాపలు, వాటర్ బాటిళ్లు అందజేత




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)**
ఒంగోలు సంతపేటలోని వికలాంగుల బాలుర వసతి గృహంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తవ్వా జిష్ణు రెడ్డి, చరీఫ్ గారి సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు నిత్యం వారికి అవసరమైన నిద్రించడానికి అవసరమైన చాపలు, స్టీలు వాటర్ బాటిళ్లు ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులకు వస్తువులు ఇచ్చిన సందర్భంగా ఏ.డి. అర్చన మాట్లాడుతూ హాస్టల్లో దివ్యాంగ విద్యార్థులను ఉద్దేశించి అవసర వస్తువులైన చాపలు, వాటర్ బాటిళ్లు అందజేయడం ఎంతో సంతోషకరమని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ గతంలో ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చేసి ఉన్నారని, ఇంకా ఎన్నో ఇటువంటి కార్యక్రమాలు దివ్యాంగులకు మరెన్నో చేయాలని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్ష ఫౌండేషన్ ఫౌండర్. బి.వి. నరసింహారావు, షేక్ .గౌసియా, రంగలక్ష్మి, ఆంజనేయులు, ఆమోదులతో పాటు దివ్యాంగుల బాలుర వసతి గృహం సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించిన అర్జున్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, కోవూరు, సెప్టెంబర్ 11)**
కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనయులు, యువ నాయకులు అర్జున్‌రెడ్డి, ఇందుకూరుపేటలో నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల తీరును పరిశీలించారు. ఇటీవల ఇందుకూరుపేటలోని షాదీ మంజిల్‌లో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేసే పింక్ బస్సును ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం వారి తనయులు అర్జున్‌రెడ్డి ఇందుకూరుపేటకు చేరుకుని పింక్ బస్సు ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా భయపడాల్సిన పని లేదని, తప్పకుండా తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. పరీక్షల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తూ బాసటగా నిలిచారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.లక్ష విరాళం



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, సెప్టెంబర్ 11)**
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపుతో మేము సైతం అంటు విజయవాడ వరద బాధితుల సహాయార్థం కొరిశపాడు మండల పి.గుడిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల విరాళం గ్రామస్తుల వద్ద నుండి సేకరించి బుధవారం తాడేపల్లిలోని విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు డి.డి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కొట్టే రవీంద్ర, గ్రామ తెదేపా నేతలు పాల్గొన్నారు.

## సిఐ వెంకటేశ్వర్లుకు సత్కారం




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11)**
పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరింటిన వెంకటేశ్వర్లును బుధవారం మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు తానికొండ వెంకట్రావులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల దండ వేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.
ఘనంగా ఇంతియాజ్ జన్మదిన వేడుకలు

## ఇంతియాజ్ ను అభినందించిన పలువురు పట్టణ ప్రముఖులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)**
ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజిక సేవా కార్యకర్త, మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ జన్మదిన వేడుకలు నెల్లూరు పట్టణంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంతియాజ్ను పలువురు పట్టణ ప్రముఖులు, అభిమానులు, వాచ్ షాప్స్ సిబ్బంది ఘనంగా శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతియాజ్ అహ్మద్ త్వరలో రాజకీయాల్లోకి రావాలని మరింత ప్రజలకు సేవ చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద, బాలాజీ నగర్ లోని గీతామయి వృద్ధాశ్రమంలో పండ్లు, భోజన దానం చేశారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అహరోన్‌కి సన్మానం చేసిన ఎంఆర్పిఎస్ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 11)**
నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెలిగండ్ల ఎస్సై సిహెచ్ అహరోను కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జి రావినూతల కోటయ్య మాదిగ కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ మాదిగ జై పి రాజు మాదిగ వెలిగండ్ల మండల ఎంఆర్పిఎస్ నాయకులు గూడూరు శేఖర్ మాదిగ కుమ్మరి కుంట రాజు మాదిగ, కనిగిరి మండల టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాసిపోగు బాబు మాదిగ, జైపాల్ మాదిగ ,వీరి ఆధ్వర్యంలో నూతనంగా బాధితులు చేపట్టిన ఎస్సైని శాలువా కప్పి సన్మానించడం జరిగింది. మండలంలో పలు సమస్యలపై ఆయనకు వివరించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి అందరికీ న్యాయం చేకూరుస్తానని ముందుగా ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నందుకు మందకృష్ణ మాదిగ కి నిరంతరం ఆయన వెంట ఉండి శ్రమించిన అందరికీ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న దద్దాల మంజు భార్గవి







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 11)**
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల 1వ వార్డులో వై.యస్.ఆర్ విగ్రహం ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి హుస్సేన్ పురం సర్పంచ్ దద్దాల మంజు భార్గవి ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, 7వ వార్డు కౌన్సిల్లర్ తమ్మినేని సుజాత,మహిళ నాయకురాలు నాగమణి, తదితరులు ఈ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్ఐలకు స్టేషన్ల కేటాయింపు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)**
జిల్లాలో వీఆర్‌లో ఉన్న సివిల్ ఎస్ఐలతో పాటు, ఇటీవలే ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా ఉద్యోగోన్నతి పొందిన వారికి అటాచ్మెంట్ పై పోలీసు స్టేషన్‌లలో పోస్టింగ్ కల్పిస్తూ ఎస్పీ జీ కృష్ణకాంత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు. బదిలీ అయిన వారిలో ఎస్ఎం బాషా–చిన్నబజారు, ఆర్ సుధీర్ కుమార్–నెల్లూరు రూరల్, కే శ్రీనివాసులురెడ్డి–ఆత్మకూరు, ఎస్‌కే గౌష్ బాషా–కావలి 2, ఎస్ కే ఖాదర్ బాషా–కోవూరు, ఎం జానకి రామిరెడ్డి–కావలి 1, సీహెచ్ తిరుమలరెడ్డి కావలి రూరల్, ఎస్ కే దాదా బాషా–సౌత్ ట్రాఫిక్, వీ బ్రహ్మయ్య–దర్గామిట్ట, ఎన్ శ్రీనివాససింగ్–డీసీఆర్బీ, నెల్లూరు, ఎస్ కే ముక్తియార్–ఎన్ హెచ్ స్క్వాడ్, పీ శ్రీనివాసులు–సీసీఎస్, నెల్లూరు, ఎస్ కే సుల్తాన్ బాష–సంతపేట, ఏ శ్రీనయ్య–ఉదయగిరి, ఓ శ్రీనివాసులు–డీటీసీ, నెల్లూరు, ఎస్ నాగరాజు–బాలాజీనగర్, ఎన్ శ్రీనివాసరావు–ఎస్ డీపీవో, కావలి, యూ నాగయు–డీటీసీ, నెల్లూరు, కే శివయ్య–నవాబుపేట, ఎన్ వి శేషుబాబు–డీసీఆర్ బీ, నెల్లూరులు ఉన్నారు.

# డిసిపిఓపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

## – ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం – ఒంగోలు రిమ్స్‌లో రాజశేఖర్‌కి పరామర్శ
## దుండగులను అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)**
జిల్లా సహకార శాఖ ఆడిటర్ అధికారి పోలిశెట్టి రాజశేఖర్ పై గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి కంట్లో కారం కొట్టి కాళ్లపై తీవ్రంగా గాయపరిచారు. రాజశేఖర్ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా హనుమంతరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజేషన్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వరరావుతో కలిసి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రాజశేఖర్‌ను పరామర్శించారు. దాడి జరిగిన విషయాన్ని గురించి జిల్లా ఆర్యవైశ్య సంఘం వారికి రాజశేఖర్ వివరించారు. అకారణంగా తనపై దాడి చేశారని, ఇప్పుడు ఆఫీసు ముందుకు వచ్చి దాడి చేశారు. అనంతరం ఆఫీసులోనైనా తనలాంటి వారికి రక్షణ కరువని ఆవేదన వ్యక్తం చేశారు. రాజశేఖర్ కు జిల్లా ఆర్యవైశ్య సంఘం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పల్లపోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధత గల సహకార సంఘ ఆడిట్ ఆఫీసర్ రాజశేఖర్ పై దాడి హేయమైన చర్య అని అన్నారు.

రాజశేఖర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలనిఅన్నారు.లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతామని అన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా హనుమంతరావు మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసే అధికారిపై దాడులు తగవని అన్నారు. రాజశేఖర్ కు న్యాయం జరిగే వరకూ ఆర్యవైశ్య సంఘం అండగా ఉంటుందని రాజశేఖర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాసరావు, కోశాధికారి వక్కలగడ్డ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్పల శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మెన్ చక్కా వెంకట కేశవరావు, ఒంగోలు మండల అధ్యక్షులు పబ్బిశెట్టి భాస్కర్, ఉపాధ్యక్షులు సింగంశెట్టి మల్లి, వేముల తిరుమల, బాబుజి కాంప్లెక్స్ అధ్యక్షులు తాతా చెంచయ్య గుప్తా తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.





# బోగోలు మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు



**(షణ్ముఖ వెలుగు, కావలి, సెప్టెంబర్ 11)**
కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అందులో భాగంగా విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీలో ఏర్పాటుచేసిన వినాయకుడు విగ్రహం వద్ద కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి విగ్రహం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట బోగోలు టిడిపి మండల కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు, విగ్రహ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘాటు వద్ద భక్తులను ఆకట్టుకున్న మహిళల కోలాటాలు, గంగా హారతి

## గంగా హారతిలో పాల్గొన్న వేలాది మంది భక్తులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)**
ఇరుకల పరమేశ్వరి దేవస్థానం గణేష్ ఘాటు వద్ద బుధవారం రాత్రి గణేష్ నిమజ్జనం సందర్భంగా మహిళల కోలాటాలు, గంగా హారతి వచ్చిన వేలాదిమంది భక్తులను ఆకట్టుకున్నాయి. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ గంగా హారతికి పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఘాటు వద్ద పెంచలకోన, నరసింహకొండ, కొండ బిట్రగుంట, నర్రవాడ, గంగపట్నం, ఇరుకుల పరమేశ్వరి, కృష్ణపట్నం శివాలయం, రాజరాజేశ్వరి ఆలయాల ప్రసాదాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ జి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# బీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో భోజనాలు, పండ్లు, స్వీట్స్ పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 11)**
బోగోలు పంచాయతీకి చెందిన కేజీఎన్ బిరియాని హోటల్ యజమాని గౌస్ కుమారుడు షఫీ జయంతి సందర్భంగా భోజనాలు ,పళ్ళు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమీవుల్లా మాట్లాడుతూ షఫీ ఆత్మకు శాంతి చేకూరాలని ఇంకా రాబోయే రోజుల్లో గౌస్ కుమారుడు షఫీ పేరు మీద చాలా చాలా మంచి కార్యక్రమం చేయాలని కోరుకుంటూ వారిని వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని సమీవుల్లా అల్లాహ్ అని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌస్ బాయ్ రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్, హుస్సేన్ భాయ్, కేజీఎన్ యజమాని గౌస్ భాయ్ మిత్రబృందం అందరూ పాల్గొన్నారు.

# బద్వేడు సర్పంచ్ సుబ్బయ్య సతీమణిని పరామర్శించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్






(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 11)
మండలంలోని బద్వేడు గ్రామా సర్పంచి కంచర్ల సుబ్బయ్య గౌడ్ సతీమణి ఆరోగ్యం బాగాలేనందున బుధవారం ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సుబ్బయ్య సతీమణిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య,నాయకులు సేనా రెడ్డి సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, రామాంజనేయ రెడ్డి. రామ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ రాజారావు, కోఆప్షన్ సభ్యులు షేక్ బుజ్జి, యువజన విభాగ యూత్ అధ్యక్షుడు దినేష్, మాజీ ఎంపిటిసి రమాదేవి, సీనియర్ నాయకుడు కేశయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉట్టి కొట్టిన కందుల విఘ్నేష్ గుద్దేటివారి వీదిలో గులాంలు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11)**
పొదిలి పట్టణంలోని గుద్దేటివారివీధిలో జరుగుతున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విఘ్నేష్‌రెడ్డి పాల్గొని యువతలో జోష్ నింపారు. అనంతరం కమిటి వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని ఉట్టి కొట్టి ఆహ్లాదం కలిగించారు. విఘ్నేష్ రెడ్డి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి కర్పూర హారతలు అందించారు. అనంతరం విఘ్నేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, వెంకటేశ్వర్లు (సరైనోడు), కాలేషా, ముని శ్రీనివాసులు, మండప కమిటీ సభ్యులు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.